నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 30, మే 2025

16 పేజీలు





# నిరాశపరిచిన.. మద్దతు ధరలు

ప్రకటించిన ధరలపై పెదవి విరుపు

రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులు పట్టని కేంద్ర ప్రభుత్వం

పెట్టుబడులకు అనుగుణంగా మద్దతు ధరల ప్రకటనకు డిమాండ్

మార్కెట్ ధరలకంటే తక్కువ అంటున్న రైతులు

యధా ప్రకారం వడ్డీ రాయితీ పథకం అమలు

వ్యవసాయమే జీవనాధారమైన వారు తప్పని పరిస్థితుల్లో పంటల సాగు చేయక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో ఈనెల 28న కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన పంటల మద్దతు ధర ఒకవైపు రైతులను మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. మద్దతు ధరలు ఆశాజనకంగా లేవని రైతులు అంటున్నారు. ప్రభుత్వం కూడా అదే పాట పాడుతుంది. కనీసం మద్దతు ధరలు ఆశాజనకంగా ఉంటే తమకు జరిగిన నష్టాన్ని పూడ్చుకోవచ్చని రైతులు అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన



2 లో..

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు వ్యవసాయం భారంగా పరిణమించింది. పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిభంధకము ఏర్పడడంతో పంట నష్టం వాటిల్లుతుంది. దీంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. సకాలంలో వ్యవసాయ పనులు ప్రారంభించినప్పటికీ వాతావరణం లో మార్పుల కారణంగా పలు రకాల తెగుళ్లు వరి పైర్లకు సోకి నష్టపోతున్నారు. తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేస్తుండడంతో పెట్టుబడి పెరుగుతుంది. మాగాణి, మెట్ట పంటల సాగు పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. ప్రతి సంవత్సరము వానాకాలం పంట చేతికి వచ్చే సమయానికి తుఫానులు రావడం పంటలు దెబ్బ తినటము జరుగుతుంది. యాసంగి పంట చేతికొచ్చేసరికి అకాల వర్షాలు ఈదురు గాలులు రైతులను నట్టేట ముంచుతున్నాయి. దీంతో పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలవుతున్నారు. పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయము భారంగా పరిణమించింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



5వ పేజీలో..

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి

**భువనగిరి ,మే 29 ప్రభాతవార్త:** వానాకాలం ప్రారంభం అవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.



## ఆఫ్రికన్ ప్రతినిధులను ఆకట్టుకున్న.. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు

**భూధాన్‌పోచంపల్లి, 28 మే, 2025:** సాంస్కృతిక వారసత్వం, ఇక్కత్ చీరల నేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన భూదాన్ పోచంపల్లి గ్రామ చేనేత పార్క్ ఈసారి ఆఫ్రికన్ డెలిగేట్ మన్ననలు పొందింది. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల పర్యటన లో భాగంగా బుధవారం ఆఫ్రికా ఖండంలో 15 మధ్య, పశ్చిమ ఆఫ్రికన్

దక్షిణాఫ్రికాకు ప్రాతినిధ్యం.... దక్షిణాది మూలాలు శతాబ్దాలు గడిచిన మూలాలు మరువని యోవానీ నాయుడు



2 లో..







16వ పేజీలో..

## భవిత కేంద్రాలలో చేపట్టిన సివిల్ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి. ప్రభాతవార్త. మే 29** జిల్లా వ్యాప్తంగా భవిత కేంద్రాల్లో చేపట్టిన పనుల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు, ఐఆర్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు చేయిస్తుండడం పట్ల కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. గురువారం ఆమె ఉదయాదిత్య భవన్లో భవిత కేంద్రాల పై మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓ లు, ఐఆర్పీలు, తదితరులతో సమీక్ష నిర్వహించారు . జిల్లాలో 22 భవిత కేంద్రాలకు సివిల్ పనులు ప్రారంభించేందుకు అడ్వాన్సు సైతం మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భవిత కేంద్రాలలో మెరుగైన వెసులుబాటు కల్పిస్తే పిల్లల సంఖ్య పెరుగుతుందని, ఎక్కువ మంది ఈ కేంద్రాలలో చేరుతారని, తద్వారా పటిష్టమవుతాయని, అందువల్ల ఎం ఎస్ ఓ లు , ఐఆర్పిలు వ్యక్తిగత శ్రద్ధ వహించి పనులు పూర్తి చేయాలన్నారు. ముందుగా అన్ని భవిత కేంద్రాలలో టాయిలెట్లు,

# నిరాశపరిచిన మద్దతు ధరలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈనెల 28న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో 14 పంటలకు సంబంధించి మద్దతు ధరలను ప్రకటించిన సంగతి తెలిసిందే. మద్దతు ధరల ప్రకటనపై ప్రభుత్వము పెదవి విరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము చేసిన సిఫారసుల కంటే తక్కువగానే ధరలు పెంచినట్లు అంటున్నారు. వరి కి మద్దతు ధర కేవలం 69 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. 2025 26 వానాకాలం సీజన్ కు గాను 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది. గత సంవత్సరంతో పోలిస్తే పెంచిన మద్దతు ధరలు తక్కువే అంటున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే వరి, కంది, పెసలు, మినుము, పొద్దు తిరుగుడు, నువ్వులు, నైగర్ సీడ్ ధరల పెరుగుదల ఈసారి తక్కువే అని పలువురు రైతులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వము మద్దతు ధరలను ప్రకటించగానే గ్రామాల ప్రధాన కూడళ్లలో రైతులు ధరలపై చర్చించుకుం టున్నారు. జొన్న, రాగి, వేరుశనగ, సోయాబీన్, పత్తి పెరుగుదల అధికంగానే ఉంది. దేశంలో నాటికి 70 శాతం వరకు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ క్రమంలో కనీస మద్దతు ధరలు పెంచితేనే ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఇబ్బందుల నుండి గట్టెక్కనున్నారు. లేని పక్షంలో ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయే పరిస్థితి నెలకొంది. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా కనీస మద్దతు ధరలు పంటలకు ప్రకటిస్తారని ఆశించిన అన్నదాతకు నిరాశ మిగిలింది. రాష్ట్ర ప్రభుత్వము చేసిన సిఫారసులు కేంద్రం అంతగా పట్టించుకోలేదని స్పష్టమవుతుంది. 202526 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వము వివిధ పంటలకు సంబంధించి మద్దతు ధరలు ప్రకటించాలని కేంద్రానికి సిఫారసు చేసింది. కానీ ప్రకటించిన మద్దతు ధరలన్నీ తక్కువగానే ఉన్నాయని రైతులు వాపోతున్నారు. మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయంటున్నారు. ప్రతి సంవత్సరం పెట్టుబడి పెరుగుతుంది. వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, రవాణా ఖర్చులు, కూలీల ధరలు పెరుగుతున్నాయి. పెట్టుబడి కూడా పెరుగుతుంది. ఈ క్రమంలో మద్దతు ధరలు తమకు లాభదాయకంగా లేవని రైతులు అంటున్నారు. వరి సాధారణ రకం క్వింటాలుకు 3000 రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రానికి సిఫారసు చేయగా 2369 రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది. అదేవిధంగా వరి ఏ గ్రేడ్ క్వింటాలుకు 3200 మద్దతు ధర ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేయగా 2,389 రూపాయలు మద్దతు ధర కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది. పత్తి మధ్యరకం క్వింటాలుకు 8121 రూపాయలు ఇవ్వాలని కోరగా 7710 రూపాయలు ప్రకటించింది. మొక్కజొన్న క్వింటాలుకు 2900 రూపాయలు ఇవ్వాలని కోరగా 2400 రూపాయలు ప్రకటించింది. వేరుశనగ క్వింటాలుకు 8000 రూపాయలు ఇవ్వాలని సిఫారసు చేయగా 7263 రూపాయలు మాత్రమే ప్రకటించింది. కందులు క్వింటాలుకు 9,200 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వము కోరగా కేంద్ర ప్రభుత్వము ఎనిమిది వేల రూపాయలు ప్రకటించింది. పెసలకు 9000 ఇవ్వాలని కోరగా 8768 రూపాయలు కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వము సిఫారసు చేసిన మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వము ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదనేది స్పష్టం అవుతుంది. అదేవిధంగా జొన్న హైబ్రిడ్, జొన్న సాధారణ రకాలకు కూడా ఆశించిన స్థాయిలో మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించలేదు. మార్కెట్ ధరల కంటే తక్కువగానే ఉన్నాయని రైతులు అంటున్నారు. ఏ రైతును కదిలించిన ఇదే సమాధానం చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము మరోసారి కేంద్రంపై ఒత్తిడి తేవాలని అంటున్నారు. మార్కెట్ యార్డ్స్ లో మంచి ధరలు వస్తున్నాయని రైతులు అంటున్నారు. ఈసారి రుతుపవనాలు కూడా ముందుగానే ప్రవేశించాయి. రోహిణి కార్తె లో తొలకరి పలకరించడంతో వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు రైతులు సమయత్తమ వుతున్నారు.

వర్షాలు కూడా ఈ సంవత్సరం బాగా కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. వానాకాలం, యాసంగి రెండు పంటలు పుష్కలంగా పండుతాయి అని రైతులు భావిస్తున్నారు. కానీ కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు మాత్రం ఆశాజనకంగా లేవంటున్నారు. ఇది ఇలా ఉండగా వ్యవసాయ రుణాలపై వడ్డీ రాయితీ పథకానికి కూడా కేంద్ర ప్రభుత్వము నిధులు కేటాయించింది. ఈ పథకం కూడా రైతులకు ప్రయోజనాన్ని కల్పిస్తుంది. పంట సాగు నిమిత్తం 3 లక్షల వరకు ,వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల నిమిత్తం రెండు లక్షల వరకు అందిస్తున్న రుణాలపై 4.5!! వడ్డీ రాయితీ అందిస్తున్నారు. ఇందులో ఒకటి పాయింట్ ఐదు శాతం వడ్డీ రాయితీ సకాలంలో తిరిగి చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా మూడు శాతం మొత్తాన్ని అందిస్తారు. దీంతో రైతులకు నికరంగా నాలుగు శాతం వడ్డీ పడుతుంది. ఈ పథకాన్ని యధా ప్రకారం కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ రోజురోజుకు పెరుగుతుండడంతో పెట్టుబడి కూడా పెరుగుతుంది.

యంత్రాల వినియోగం అధికమైంది. ముఖ్యంగా వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి ఇతర పంటలు సాగు చేసే రైతులకు పెట్టుబడి అనుకున్న దానికంటే ఎక్కువ అవుతుంది. చెరువులు, కెనాల్స్ పరిధిలో పంటలు సాగు చేస్తున్న రైతులకు కొంత మేరకు పెట్టుబడి తగ్గుతుంది. ఒక్క వ్యవసాయ బావి తవ్వాలన్నా ఒక్క బోరు వేయాలన్న వేల రూపాయలు ఖర్చు దీంతో రైతులకు పెట్టుబడి పెరుగుతుంది. ఈ క్రమంలో మద్దతు ధరల ప్రకటన ఆశాజనకంగా ఉండాలని పలు రైతులు కోరుతున్నారు. దేశానికి వెన్నుముక అయినా రైతాంగాన్ని ఆదుకున్నప్పుడే ప్రజల సుభిక్షంగా ఉంటారు. ఎండనక వాననక ఆరుగాలం కష్టించి అన్నం పెడుతున్న అన్నదాత సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుంది.

## ఆఫ్రికన్ ప్రతినిధులను ఆకట్టుకున్న పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు

(మొదటి పేజీ తరువాయి..)

దేశాలకు చెందిన 30 మంది సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ లు పోచంపల్లి విలేజ్ పార్క్ ను సందర్శించి, స్థానిక సంస్కృతి, కళలతో, మ్యూజిక్ తో మమేకమయ్యారు. ప్రత్యేకమైన ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని స్థానిక పార్కులో.పరిశీలించిన అతిథులు, నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. "ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మక తకంటెస్టెంట్ లను మనస్సును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు.అనంతరం గ్రామంలో చీరల తయారీని పరిశీలించారు. కొంతమంది చీరల షాపింగ్ చేశారు.అనంతరం రామోజీ ఫిలిం సిటీ నీ సందర్శించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది.

**-దక్షిణాఫ్రికాకు ప్రాతినిధ్యం.... దక్షిణాది మూలాలు**

**- శతాబ్దాలు గడిచిన మూలాలు మరువని యోవానీ నాయుడు**

యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. దక్షిణాఫ్రికా దేశంలోని డర్బన్ నివాసి. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాయలకు దూరం కాలేదు. కట్టు బొట్టు , సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. నాయుడు సైంటిస్ట్ గా పని చేస్తు న్నవెస్టన్ , ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రులు అందరూ అకౌంటెంట్ లు. వారి ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్,కే.ఎస్. చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు.తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలీ వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు. ఆఫ్రికన్ ప్రతినిధుల సందర్శన కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మామిండ్ల దశరథం, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్, స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి ఇదేమీ ?

**-దొంగతనానికి బాధ్యులెవరో..?**

**-నిత్యం వివాదాస్పదంగా మారుతున్న వరుస సంఘటనలు**

**-అవుట్ సోర్సింగ్ ఉద్యోగులా?**

**-లేక ఎస్పీఎఫ్ సిబ్బంది నిర్లక్ష్యమా?**

**-ఉన్నతాధికారుల ప్రమేయమా?**

**-త్రీమెన్ కమిటీతో విచారణ**

**భువనగిరి ,మే 29 ప్రభావార్త:**

యాదాద్రి దేవస్థానంలో వరుస సంఘటనలపై భక్తులు ఆక్రోశం వెల్లగక్కుతున్నారు. దేవస్థాన పవిత్రతను కాపాడాల్సిన ఉద్యోగులే ఇలా అపవిత్ర కార్యకలాపాలకు పాల్పడడంతో దేవస్థానం పాలన తీరును ఎత్తి చూపుతుంది. దేవస్థానంలో కొన్ని విభాగాలకు సంబంధించి పాలన వ్యవహారాల్లో కొంతమంది ఉద్యోగస్తులు అత్యుత్సాహం, ఒంటెద్దు పోకడ పట్ల విమర్శలకు దారి తీస్తుంది. భక్తుల మనోభావాలను దెబ్బ తీసేలా పునరావృతం అవుతున్న ఘటనపై మేల్కొవాల్సిన దేవస్థానం అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారన్న విమర్శలు లేకపోలేదు. కట్టు, బొట్టుతోనే పవిత్రతను ప్రదర్శిస్తున్న కొంతమంది ఉద్యోగులు తెర వెనుక మరకలు అంటించుకుంటున్నారు. అయినా చర్యలకు ఉపక్రమించని వైనంపై స్వామి ఇదేమని నిట్టూర్చడం భక్తుల వంతు అవుతుంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పది బస్తాల చింతపండు దొంగతనానికి ప్రయత్నించడం



కలకలం రేపిన సంఘటన తాజాగా చోటుచేసుకుంది. పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ప్రసాదాల గోదాంలో చింతపండు దొంగతనం చేస్తూ పట్టుబడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంస్థలు, రాజకీయ నాయకులు, పెద్ద ఎత్తున ఈవో కార్యాలయానికి వెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇస్తూ డిమాండ్ చేస్తున్నారు. గతంలో కూడా ఎన్నో ఆరోపణలు ఇలాంటివి వచ్చినప్పటికీ ఆలయ ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని భక్తులు దుమ్మెత్తి పోస్తున్నారు. మాకెందుకులే అన్నట్లు వ్యవహరించారని, ఈ సంఘటనలో మాత్రం చింతపండు దొంగతనం వెనకాల ఉన్నతాధికారుల హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్న సంఘటనపై నిష్పక్షపాతంగా ఆలయ ఉన్నతాధికారులు విచారణ జరపాల్సిందేనంటూ భక్తులు డిమాండ్ చేస్తున్నారు. దేవాలయంలో పనిచేసే సురక్ష ఉద్యోగులలో కొందరు ఆలయంలో కూడా పనిచేస్తుంటారు. అక్కడ దైవ దర్శనాలలో కూడా భక్తులకు దర్శనాలు కల్పిస్తూ చేతివాటం ప్రదర్శిస్తుంటారన్న ఆరోపణలు లేకపోలేదు. ఎస్పీఎఫ్ సిబ్బంది ప్రతిరోజూ ఆలయంలోకి ప్రవేశించే ఏ భక్తుడునైనా అటు బాంబు స్క్వాడ్ సిబ్బంది, ఇటు ఎస్పీఎఫ్ సిబ్బంది, ప్రతి ఒక్కరిని చెక్ చేసి మరీ పంపుతుంటారు. అయితే ఆలయానికి భద్రతగా ఉండే ఎస్పీఎఫ్ సిబ్బంది కళ్ళుగప్పి మరీ ప్రసాదాల తయారీ గోదాం నుండి చింతపండును దొంగిలించడానికి ఎలా ప్రయత్నం చేశారనేది ప్రశ్నార్థకం. ఇందులో ఉన్నతాధికారుల ప్రమేయం ఉండవచ్చా? అనే అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. చింతపండు దొంగిలించే రోజు రాత్రి కొండపైకి కారు ఎలా వెళ్ళింది ? ప్రసాదాల విక్రయశాల వరకు వాహనం వెళ్తే ఎస్పీఎఫ్ సిబ్బంది ఏం చేస్తున్నారు? కొండపైన ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ ఉంటే ఎందుకు పట్టించుకోలేదు? ఇలాంటి అనుమానాలు ఎన్నో రేకెత్తుతున్నాయి. సంఘటన జరిగాకే ఎస్పీఎఫ్ సిబ్బంది గమనించారా? చింతపండు దొంగతనం జరిగే క్రమంలో ప్రసాదాల తయారీ కేంద్రానికి వేయవలసినటువంటి తాళాలు పగలగొట్టి వెళ్లాలి కానీ, ఇక్కడ అలాంటిదేమీకనిపించలేదు.లోపలికి వెళ్లే ప్రతి గదికి తాళం తీసే ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవస్థాన సిబ్బంది అందరూ ఆలయం మూసివేసిన తర్వాత ప్రసాదాల తయారీ గోదాము కి తాళాలు వెయ్యరా? తాళాలు వేస్తే ఎవరు తీశారు?మరి చింతపండు బయటికి రావడానికి,ప్రసాదాల విక్రయ తయారీకి ఇంచార్జి లు, బాధ్యులు కారా?.కొండపైకి వెళ్లినటువంటి వాహనాలు ఎవరివి? అధికారులవే ఆ వాహనాలు అయితే ప్రసాదాల విక్రయ కేంద్రం దగ్గరికి ఎవరి అనుమతితో వాటిని తీసుకొచ్చారు? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఆలయ పర్యవేక్షణ ఉన్నతాధికారులు చెప్పాల్సి ఉంది. ఇక ఈ చింతపండు దొంగతనం వెనకాలఎవరున్నారనేది సమగ్ర దర్యాప్తు చేసి ఎంత పెద్ద వారైనా ఏ స్థాయిలో ఉన్న వారిని కఠినంగా శిక్షించి ,ఇలాంటి పొరపాట్లు మరోసారి జరగకుండా స్వామివారికి, స్వామివారికి సంబంధించిన వాటిని భద్రంగా చూసుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత దేవాదాయశాఖ,దేవస్థాన అధికారులపై ఎంతైనా ఉంది.ఇకనైనా అధికారులు స్పందిస్తారా? లేక స్వామివారే చూసుకుంటారా వేచి చూడాలి.

**-త్రీమెన్ కమిటీతో విచారణ**

**-బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు ...**

**ఆలయ ఈవో వెంకట్రావు**



యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో చింతపండు చోరీకు గురైన సంఘటపై త్రీమెన్ కమిటీ వేసి నిగ్గు తేల్చుతామని ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. ఈ సంఘటన వెనుక బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన గురువారం సంఘటనపై ఐదుగురు సభ్యుల కమిటీ నిజ నిర్ధారణ చేసి మరోమారు ఇటువంటి సంఘటనలు పుణ్యక్షేత్రంలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఈవో విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

# గంజాయి సాగు ముఠా అరెస్ట్

**మూడు లక్షల విలువ గల పై 30 గంజాయి మొక్కలు, ఒక బైకు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం**

*అడిశర్లపల్లి, 29 మే ప్రభాతవార్త:*

గంజాయి సాగు చేస్తూ.. విక్రయిస్తున్న ముఠాను నల్లగొండ జిల్లా గుడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. గురువారం నాడు గుడిపల్లి పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో దేవరకొండ ఏఎస్పీ మోనిక వెల్లడించిన వివరాలు ఇలా దుగ్యాల గ్రామానికి చెందిన నాగిళ్ల పాండరయ్యకు చెందిన వ్యవసాయం భూమిని పి.ఏ.పల్లి మండలం పిల్లిగుండ్ల తండాకు చెందిన ఇస్లావత్ చందు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాకు చెందిన పండ్ల వ్యాపారి సింగారావు కౌలుకు తీసుకున్నారు.సింగరావుకు నాంపల్లి మండలం బండతిమ్మాపురం గ్రామానికి చెందిన కొత్తగొల్ల శ్రీను, రెవెల్లికి చెందిన వంగూరి శివతో పరిచయం ఏర్పడింది.ఈ క్రమంలో వారు సింగారావుకు గంజాయి విత్తనాలు ఇచ్చి సాగు చేయమని, వాటిని తామే కొనుగోలు చేస్తామని చెప్పారు.వారు చెప్పిన విధంగానే సింగారావు పొలంలో గంజాయి సాగు చేపట్టాడు. మొక్కలు ఏపుగా పెరుగగా వాటిలో మూడింటిని శ్రీనుకు విక్రయించాడు.అతడు రూ.5 వేలు ఇవ్వగా ఇస్లావత్ చందు రూ.2 వేలు, సింగారావు రూ.3 వేలు తీసుకున్నారు. గంజాయి సాగుపై పక్కా సమాచారం అందుకున్న గుడిపల్లి పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గంజాయి పంటను గుర్తించారు.30గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ వెల్లడించారు.వారి వద్ద నుండి బైక్, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కొండమల్లేపలి ఇన్‌చార్జీ సీఐ రాజు, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు పాల్గొన్నారు. కేసును చేధించిన గుడిపల్లి పోలీసులకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందనలు తెలిపారు.




## రైలు పట్టాలపై యువకుడు మృతి.

*మాడుగులపల్లి, మే 29ప్రభాత వార్త*



మండలంలోని, కొత్తగూడెం గ్రామ శివారులో రైలు పట్టాలపై పడి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం వెలుగు చూసింది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి మండలం, శిలార్మియా గూడెం గ్రామానికి చెందిన యువకుడు రాయి మహేందర్ (22) ఆర్థిక పరిస్థితుల కారణంగానే, రైలు కిందపడి ఆత్మ హత్య కు పాల్పడ్డాడని, బంధువులు, కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. కాగా స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించగ, రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని బందువులకు అందచేసినట్లు, కుటుంబ సభ్యులు తెలిపారు. యువకుడి మృతి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## చీకటి గూడెంలో జోరుగా సాగుతున్న కల్తీ ఆయిల్ దందా
## ఐదేళ్లుగా నడుస్తున్న కల్తీ మాఫియా....

*!ప్రభాతవార్త కేతేపల్లి మే 29*



పూర్తి వివరాల్లోకి వెళ్ళినట్లయితే నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం చీకటి గూడెం గ్రామంలో జాతీయ రహదారికి ఆనుకొని ఒక గోదాములో కొంతమంది మాఫియా కల్తీ ఆయిల్ దందాతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు,తినే ఆహారం కల్తీమయం చేస్తూ డబ్బు సంపాదిస్తున్నారు, రాత్రి సమయాల్లో లారీల నుండి తక్కువ రేటుకు దిగుమతి చేసుకొని 15 లీటర్ల డబ్బాలలో సీల్ చేసి ఎక్కువ రేటుకు వికయిస్తున్నారు,ఎక్కడికి పంపిస్తున్నారు తెలియడం లేదు,ఈకల్తీ దందా గుట్టు చప్పుడు కాకుండా చేస్తున్నట్లుగా తెలుస్తుంది ఇట్టి దందాకు అధికారుల అండదండలు ఉన్నట్లుగా తెలుస్తుంది,ఈ కల్తీ మాఫియాను అరికట్టకపోతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నది,డాక్టర్లుగుండె జబ్బులు, ఉబ్బసం వ్యాధులు, కిడ్నీ సమస్యలు,వస్తాయని చెప్పున్నారు, పడుతున్నారు ఈ కల్తీ ఆయిల్ వాడటం వల్ల ప్రజలు జబ్బులతో గురి అవుతున్నారు, అధికారులు వీరిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

## బొమ్మరగోని తోటయ్య మృతి బాధాకరం

*చండూరు,29మే. ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలో గల 8వ వార్డుకు చెందిన బొమ్మర గోని తోటయ్య గుండె పోటుతో మృతి చెందగా, ఆయన పార్థీవదేహానికి గురువారం చండూరు మాజి మున్సిపల్ చైర్‌పర్సన్, మాజీ ఎంపిపి తోకల వెంకన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, ముదిరాజ్ కులపెద్ద దూరం కావడం బాధాకరమన్నారు. తోటయ్య కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట గండూరి నగేష్,గంట యాదగిరి,ఏకాలపు రామచంద్రం,గంట శ్రీను,సంగెపు సురేష్,ఎకాలపుఆంజనేయులు,నక్కపోతు సురేష్, బొమ్మరగోని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని

*కోదాడ, మే 29, ప్రభాతవార్త:*

స్థానిక సిపిఐ కార్యాలయంలో పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహించిన నాలుగవ సిపిఐ మండల మహాసభలో సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు, సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ ,గ్రామాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు , కోదాడ మండలంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నాయకుల పూర్తి సహాయ సహకారాలతో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. వీరితోపాటు బొల్లు ప్రసాదు, మాతంగి ప్రసాదు , కొండా కోటేశ్వరరావు ,కంబాల స్వామి, పస్తం సుందరయ్య ,గోసు నగేష్ మధ్యానపు హైమావతి మండల కమిటీ సభ్యులుగా, ఆహ్వాన కమిటీ సభ్యులుగా గొట్టెముక్కల కోటి నారాయణ, పోతురాజు సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీ వ్యక్తి మృతి

*మేళ్లచెరువు మే 29 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ సమీపాన గురువారం రాత్రి గుడిబండ నుంచి కందిబండ బంధువుల ఇంటికి బైక్‌పై వస్తున్న షేక్ నాగులు (45) గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడం వల్ల నాగులు మృతి చెందినట్లుగా గురువారం ఎస్ఐ పరమేష్ తెలిపారు. బుధవారం రాత్రి కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొం దుతూ మరణించాడని, మృతుని భార్య రహీనా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

## మినీ డీసీఎం లో అక్రమంగా తరలిస్తున్న ఆవులు

*చౌటుప్పల్, మే 29 ప్రభాతవార్త*



కోదాడ నుండి హైదరాబాదుకు మినీ డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 11 ఆవులు, కోడెలను చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లి క్రాస్ రోడ్డు వద్ద గురువారం వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టుకున్నారు. కోదాడకు చెందిన షేక్ అషీఫ్, శ్రీకొండ వీర కృష్ణ లు మినీ డీసీఎం వాహనంలో 5 ఆవులు, 6 కోడెలను తీసుకొని హైదరాబాదుకు తరలిస్తుండగా చౌటుప్పల్ పట్టణంలో పోలీసులు పట్టుకొని వాటిని స్వాతధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

*తుర్కపల్లి, మే 29 ప్రభాతవార్త*



విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రెడ్డబోయిన మహేష్ బావి వద్ద గల స్తంభంపై విద్యుత్ వైరు తెగి పడడంతో అక్కడ మేస్తున్న ఆవు విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. 90 వేల రూపాయల విలువగల పాలిచ్చే ఆవు మృతి చెందడంతో ఆయన జీవనోపాధి కోల్పోయాడని ,ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం అందజేత

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని వంకమామిడి గ్రామానికి చెందిన 14నెలల షేక్ ఐరా క్యాన్సర్ తో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. మెరుగైన వైద్యం చేయించలేక ఆమె తల్లిదండ్రుల పడుతున్న ఇబ్బందులపై పలువురు దాతలు స్పందించి సమకూర్చిన మొత్తం రూ.61,000 ఆర్థికసాయాన్ని బుధవారము బీబీనగర్ లోని ఎయిమ్స్ హాస్పిటల్ లో ఉన్న ఐరా తల్లిదండ్రు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప షరీఫ్,సురివి శివకుమార్ గౌడ్, కాసుల బాలకృష్ణ గౌడ్, బొడిగె శివ, సుంకరి బాలు,దాసరి లింగస్వామి, పాలెం దుర్గాప్రసాద్ గౌడ్ ,లంగారు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## బంకుల్లో... మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

*మిర్యాలగూడ. మే 29 ప్రభాత వార్త*



రద్దీగా ఉన్నటువంటి పెట్రోల్ బంకుల్లో మెడికల్ ఎమర్జెన్సీ పేరిట స్వైపింగ్ చేసి నగదు తీసుకున్నాక ... పెట్రోల్ బంక్ సిబ్బంది దృష్టి మరల్చి స్వైపింగ్ మిషన్ నుంచి వైడ్ ఆప్షన్ తో తన ఖాతాలోకే నగదును పంపించుకుంటూ మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని గురువారం నాగార్జునసాగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ విషయమై మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంబంధిత పెట్రోల్ బంక్ లో స్వైపింగ్ పేరిట జరిగిన మోసాలపై నమోదైన కేసు వివరాలను డీఎస్పీ రాజశేఖర రాజు వెల్లడించారు. ఏపీలోని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం రావిపాడు కు చెందిన అనాల శివ ... ఈనెల 16న నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ హైవే పక్కన ఉన్నటువంటి భారత్ పెట్రోల్ బంక్ కు వెళ్లి... తన బావకు హెల్త్ బాగాలేదని కర్ణాటక బ్యాంక్ ఏటీఎం( డెబిట్ ) కార్డు ఇచ్చి మొదట రూ. 33,350, మరోసారి ,30,250 స్వైపింగ్ చేసి నగదు తీసుకున్నాడు. అనంతరం పెట్రోల్ బంకులో రద్దీగా ఉన్నది గమనించిన సదరు శివ ... స్వైపింగ్ ( పీవోఎస్ ) మిషన్ తీసుకొని... వైడ్ ఆప్షన్ ద్వారా డబ్బులను రిటర్న్ తన అకౌంటు లోకి చేసుకున్నాడు. బంకు యజమాని బొమ్మిరెడ్డి బ్రహ్మారెడ్డి బ్యాంకుకు వెళ్లి చెక్ చేసుకోగా... ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో విజయపురి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. సదరు శివ పై తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో కలిపి 33 కేసులు నమోదయినట్లు తెలిపారు. ఇతని నుంచి 6 డెబిట్ కార్డులతో పాటు రూ. 2 లక్షల నగదు, బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో నాగార్జున సాగర్ సీఐ తేజావత్ శ్రీను నాయక్, ఎస్సై సంపత్ ఉన్నారు.

## కరెంటు షాక్ తో గృహిణి మృతి

*రామన్నపేట, మే29 ప్రభాతవార్త*

విద్యుత్ ఘాతంతో గృహిణి మృతి చెందిన సంఘటన కురుమవాడలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం జూకంటి అనిత (30) గురువారం ఉదయం తన ఇంట్లో ఉన్న నీటి సంపుకు ఉన్న విద్యుత్ మోటార్ ను ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు ఆరు సంవత్సరాలోపు, రెండు సంవత్సరాల వయసున్న ఇద్దరు కూతుర్లు ఉన్నారు.భర్త జూకంటి మహేష్ వ్యవసాయమే వృత్తిగా జీవనం సాగిస్తున్నారు. మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ పి మల్లయ్య తెలిపారు.

## మేళ్లచెరువు మండలానికి చేరిన పాఠ్యపుస్తకాలు

*మేళ్లచెరువు మే 29 ప్రభాతవార*

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలు గురువారం మేళ్లచెరువు మండల విద్యాకార్యాలయంనకు చేరినట్లుగా మండల విదా ్యధికారి కాకుమాను వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 13,305 పాఠ ్యపుస్తకాలు అవసరం కాగా నేడు మొదటి విడతగా 5,025 పాఠ్యపుస్తకాలు వచ్చాయని ఎంఈవో తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం నాటి నుంచి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దస్తులు అందిసా ్తమని వెంకటరెడ్డి తెలిపారు.

# నత్త నడకన రైతు నమోదు ప్రక్రియ

**నడిగూడెం, మే 29, ప్రభాతవార్త** :కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన రైతు నమోదు ప్రక్రియ నత్తనడకన సాగుతుంది. ఏప్రిల్ 23న ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు ప్రారంభించారు. జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 3.05 లక్షల మంది రైతులు ఉన్నారు. ఇప్పటివరకు 26 వేల మంది రైతులను మాత్రమే నమోదు చేశారు. 29 రోజులుగా నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. రైతులు వెంటనే పేర్లను నమోదు చేసుకుంటే కిసాన్ సమ్మాన్ నిధి పైకం రైతుల ఖాతాల్లో జమ చేస్తామని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నెల రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు నమోదు ప్రారంభించారు. పలు సాంకేతిక కారణాలతో నమోదు నత్త నడకన సాగుతుంది. మరో పక్షం రోజులు నమోదు ప్రక్రియ కొనసాగే అవకాశం కనిపిస్తుంది. జూలై మాసంలో కిసాన్ సమ్మాన్ నిధి పైకం జమ కానుంది. జూన్ నాటికి నమోదు ప్రక్రియ పూర్తి చేసుకుంటే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వము ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి రైతు తమ పేరును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

ఆధార్ తో గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నంబర్లతో కూడిన సంఖ్యను ఇస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది రైతులను చైతన్యపరిచి భూముల వివరాలను సరిచూసి నమోదు చేయించాలి. రైతులకు ఉన్న భూమి వివరాలను రెవెన్యూ శాఖ నుండి తీసుకొని ఆధార్ తో అనుసంధానం చేసి రైతులకు ఐడి కేటాయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము ప్రకటించే పథకాలన్నీ రైతు ఐడి నుంచి అమలవుతాయి. ప్రధానమంత్రి కిసాన్ లబ్ధిదారులకు వచ్చే లబ్ధి పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలి. గ్రామాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది అధికారులు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. ప్రతి రైతుకు యునికోడ్ వస్తుంది. ప్రస్తుతము వ్యవసాయ శాఖ అధికారులు ఇదే పనిలో ఉన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష

*మునగాల మే 29 ప్రభాతవార్త*



రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని మునగాల మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను మునగాల మండలం ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష , ఎంపీడీవో రమేష్ దీన దయాల్ , మండల వ్యవసాయ అధికారి బి.రాజు తో లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, సమయానికి అనుగుణంగా విత్తన కొరత రాకుండా విత్తనాలను అందుబాటులో ఉంచాలని కోరారు . విత్తనాలను వాటి ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ రేటుకు అమ్మకూడదని తెలియజేశారు.లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద నుంచి, బిల్ తీసుకొని రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.పక్క రాష్ట్రాల నుంచి విత్తనాలు తీసుకువద్దు అని నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు అమ్మే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతుల కు తెలిపారు. తౌలుత స్టాక్ రిజిస్టర్ లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చలసాని. ప్రసాదరావు, రాజేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలి



*మునగాల మే 29 ప్రభాతవా ర్త*

ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.రాజు అన్నారు. గురువారం మండలం లోని సహకార సంఘాల సిఈఓ లు, సిబ్బంది కి మునగాల రైతు వేదిక లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కి యూరియా ఇతర ఎరువుల కొరత రాకుండా ముందస్తుగా మార్కఫెడ్ కి నగదు జమచేసి, ఎరువులు తెప్పించాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్ లు, బిల్ బుక్ లు, ఈపోస్ మెషిన్ ల ద్వారా యూరియా అమ్మాలని సూచించారు. రైతులకు సరిపడు యూరియా ముందుగానే తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గోడౌన్ లో స్టాక్ నిల్వ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో సహకార సంఘాల సిఈఓ లు, బసవయ్య, శ్రీనివాసరావు. ప్రవీణ్ రెడ్డి , సుధాకర్ లు సిబ్బంది గణేష్, గోపి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవులు తరలిస్తున్న ఇరువురి పై కేసు నమోదు



*మునగాల మే 29 ప్రభాతవార్త*

గోవుల తరలిస్తున్న ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల పోలీస్ లు ఎన్ హెచ్ 65 ముద్దుల చెరువు స్టేజి దగ్గర పెట్రోలింగ్ చేయుచుండగా కోదాడ వైపు నుంచి మహీంద్రా దోస్త్ వెహికల్ అనుమానంతో ఆపి చెక్ చేయగా అందులో మొత్తం 8 పశువులు ఉన్నాయన్నారు. వాహనాన్ని పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి వెటర్నరీ డాక్టర్ భాస్కర్ సిబ్బంది నరేష్ లు చెక్ చేయించినట్లు చెప్పారు.పశువులను జియాగూడ గోశాలకు తరలించి పశువుల కొన్నటువంటి కోదాడ టౌన్ కు చెందిన షేక్ .కాజా మొయినుద్దీన్ డ్రైవర్ అనిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# దేవాలయ భూముల కౌలు వేలం పాట

మునగాల మే 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని బరాకత్ గూడెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూముల కౌలు వేలం పాట ను గురువారం దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కందాల. శ్రీనివాస చార్యులు మాట్లాడుతూ దేవాలయానికి చెందిన 25 ఎకరాల వేలంపాట వేసినట్లు తెలిపారు. దీనిలో సుమారు 300 మంది రైతులు పాల్గొనగా ఎనిమిది మంది మాత్రమే డిపాజిట్ కట్టి వేలం లో పాల్గొన్నారు . 19 ఎకరాల భూమిని రావన బోయిన. హుస్సేన్ దక్కించుకోగా, మరో ఆరు ఎకరాల బాడు వ భూమి దాసరి .సైదులు దక్కించుకున్నట్లు తెలిపారు. టోకెన్ సిస్టం ఆధారంగా ఈ వేలం పాటలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమం లో వేలంపాట పర్యవేక్షకులుగా తుమ్మల .వెంకట చలపతి, ఆలయ ఈవో సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు, ధర్మకర్తలుఇనుగుర్తి. వీరాచారి, గోవింద. రామారావు, తులసి, గుడిపాటి వెంకటరమణ, గ్రామ పెద్దలు కాలే. సామెల్ గడ్డం. చంద్రారెడ్డి. ఒరుగంటి. రవి ,వేనేపల్లి. రమేష్ బాబు, నరాల వెంకటేశ్వర్లురావు, రణబోతు .వీరారెడ్డి, రణబోతు. రామిరెడ్డి , రంజాన్, మాలు, బోనాల. కోటేష్ ,బొంతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## వేతనాలు చెల్లించాలని డిమాండ్

*నడిగూడెం, మే 29, ప్రభాతవార్త:*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీలకు బకాయి పడ్డ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. మండలంలో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఏప్రిల్, మే మాసాలకు సంబంధించి వేతనాలు నేటికీ విడుదల కాలేదు. దీంతో కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పని దినాలు తగ్గించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వేతనాలు కూడా సక్రమంగా చెల్లించకపోవడంతో కూలీలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని కూలీలు, పలు రాజకీయ పక్షాల నాయకులు ఆందోళనలు చేపడుతున్నారు. అయినప్పటికీ వేతనాలు పెంచడం లేదు. రోజుకు 600 రూపాయలు వేతనాలు చెల్లించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ఫోటో అప్లోడ్ పద్ధతిని రద్దు చేయాలని కోరుతున్నారు. పనుల వద్ద పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలంటున్నారు. వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు. రెండు మాసాలుగా వేతనాలు బకాయి పడటంతో ఇబ్బందులు పడుతున్నారు.

## కొనసాగుతున్న తనిఖీలు

*నడిగూడెం, మే 29, ప్రభాతవార్త:*

రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా ఉండేందుకు టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు ముమ్మరం చేసింది. జిల్లాలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేస్తుంది. పోలీస్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు బృందంగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నారు. దుకాణాల్లో విత్తనాలను పరిశీలిస్తున్నారు. వరి విత్తనాల తోపాటు పత్తి విత్తనాల ప్యాకెట్లపై ఉన్న లేబుల్స్ క్షుణ్ణంగా చూస్తున్నారు. గుర్తింపు పొందిన డీలర్ల నుండి విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసుకోవాలని రైతులకు సూచిస్తున్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా పోలీస్ శాఖ అధికారులు కూడా తనిఖీలు చేస్తున్నారు. రైతులకు సూచనలిస్తున్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ పెట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో సీరియస్ గా ఉంది. జిల్లాలోని 23 మండలాల్లో టాస్క్ఫోర్స్ బృందం తనిఖీలు వేగవంతం చేసింది. రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించారు. విత్తనాలను కొనుగోలు చేసుకునే పనిలో ఉన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో కూడా గట్టి నిఘా ఉంచారు. విత్తనాలు సరఫరా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇకముందు తనిఖీలు మరింత ముమ్మరం కానున్నాయి.

## 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

*నడిగూడెం, మే 29, ప్రభాతవార్త:*

బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బిల్లు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి వదిలేయటం కాదని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలంటున్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా చేయాలన్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నామంటున్నారు. ఈ క్రమంలో అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతామని బీసీ సంఘాల నాయకులు అంటున్నారు. ప్రభుత్వము జూలై, ఆగస్టు మాసాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ లోపే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే ప్రయోజనం కలుగుతుంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా రిజర్వేషన్లకు అనుమతిచ్చేలా ముందుకు రావాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి**

*భువనగిరి, మే 29 ప్రభాతవార్త:*

జూన్ 6న రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులకు శంకుస్థాపనల కు వస్తున్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోలీస్ ,రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్,అర్ అండ్ బి ,ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్ , వైద్య శాఖ,మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , డిపిఆర్ఓ,సివిల్ సప్లై ,వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షి ంచారు.వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో పని చేయాలని, పకడ్బందీగా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ శోభారాణి, డి ఆర్డి ఓ నాగిరెడ్డి, ఎస్సీ ఇరిగేషన్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా ట్రాన్స్ ఫోర్ట్ అధికారి సాయి కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

*భువనగిరి రూరల్ మే 29 ప్రభాతవార్త :*

, ఎరువుల డీలర్లు చట్టాలకు లోబడి అమ్మకాలు జరపాలని లేనియెడల ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తప్పవు అని భువనగిరి మండల వ్యవసాయ అధికారి డి మల్లేష్ హెచ్చరించారు . మండలంలోని వివిధ విత్తనాల, ఎరువులలో గురువారం తనిఖీ లు నిర్వహించారు.విత్తనాల డీలర్లు తప్పకుండా విత్తన చట్టాలకు లోబడి నాణ్యమైన విత్తనాలు ఎమ్మార్పీ రేటుకు అమ్మకాలు జరపాలని నిషేధిత విత్తనాలను గాని ఎరువులు పురుగుమందులు గాని అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులు పచ్చి రొట్టె విత్తనాలైనా జీలుగా,జనుము ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం భువనగిరి నందు 50 క్వింటాల్లో జీలుగా,ఐదు క్వింటాల జనుము 50!! సబ్సిడీ మీద పంపిణీ



చేయడం జరుగుతుందనారు.రైతులు తమ యొక్క ఆధార్, భూమి పట్టాదార్ పాసుబుక్ తీసుకొచ్చి సబ్సిడీ విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా తనిఖీ అధికారులుగా ఏడిఏ నీలిమ,బీబీనగర్ వ్యవసాయ అధికారి పద్మ,తనిఖీ అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*భువనగిరి ,మే 29 ప్రభాతవార్త:*

వానాకాలం ప్రారంభం అవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... వానాకాలం మొదలైనందున్న సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకంటే ముందే అన్ని పాఠశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శానిటేషన్ చేయించాలన్నారు. డ్రైనేజీలు వాగులు వంటివి పొంగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులలో మలేరియా, డెంగ్యూ, విరేచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులకు అవసరమైన ఔషధాలు, పరీక్షా కిట్లు, ఇతర సామాగ్రి నిల్వ చేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలనీ, అన్ని పాఠశాలలు, కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి వాటిని శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమల కుట్టకుండ నీటి నిల్వ ఉంచకుండా తొలగించాలన్నారు. అలాగే సబ్ యూనిట్ ఆఫీసుర్లు అందరు సమయానికి ఫాగింగ్, స్ప్రే లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కీటకాల ద్వారా వ్యాపించే వెక్టార్ బోర్న్ డిసీజెస్ ఐన మలేరియా, డెంగ్యూ, చికె న్ గున్య, జికా వైరస్, ఫైలేరియా మరియు జపనీస్ ఎన్సెఫలైటిస్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆశా, ఏఎన్ఎమ్, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక సంఘాలు కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వ్యాధుల నివారణపై ఆరోగ్య విద్య ఇచ్చే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తాగునీటి మూలాల పరిశుభ్రత, క్లోరినేషన్, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో పంచాయితీలు, గ్రామ నీటిపారుదల శాఖలు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిల్లను పరీక్షి ంచి వాటిలో క్లోరిన్ స్థాయిలు, బ్యాక్టీరియా ఉనికిని నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా



ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించి వర్షాకాలాన్ని సురక్షి తంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలందరూ ప్రభుత్వ సూచనలను పాటించి, తమ చుట్టూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యం. మనోహర్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు జిల్లా 24 గంటల క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది తెలియచేసారు. ప్రవాహ ప్రాంతాల్లో తగిన హెచ్చరికలు పెట్టాలని సూచించారు. అలాగే జిల్లా కేంద్రం లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూములు ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియచేసారు. ఈ సందర్భంగా జిల్లా లోని సంబందిత శాఖలు ఐన మున్సిపాలిటీలు, పంచాయతీలు, విద్యాశాఖ, బీసీ,ఎస్సీ,గిరిజన సంక్షేమ శాఖలు, ఐసిడిఎస్ పంచాయతీరాజ్,ఆర్ బ్ల్యూఎస్ తదితర శాఖలు తమ తమ స్థాయిలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయం తో వాటిని అమలు చేయాలన్నారు. ప్రతి శాఖ వారి సిబ్బంది, విద్యార్థులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు.సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ సునంద, ఆర్ డ బ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకోనన్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్

*గుండాల, మే 29 ప్రభాతవార్త :*

గుండాల మండలం వెల్మజాల గ్రామంలో గత పది రోజుల క్రితం నిరుపేద కుటుంబానికి పెద్ద దిక్కైన సరబోజు స్వామి చారి కుటుంబానికి ఆపన హస్త అందించడానికి స్థానిక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ముందుకొచ్చింది . మృతుని కుటుంబానికి ఇరవై ఏడు వేల ఐదు వందల రూపాయలు అందజేశారు. ఆపద కాలంలో నిరుపేదలను అక్కున చేర్చుకోవడానికి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.






## బీబీనగర్ లో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

*బీబీనగర్, మే 29 ప్రభాతవార్త:*



బీబీనగర్ మండల కేంద్రంలో నూతన ఆధార్ సెంటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు జక్కి నగేష్ కోరారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఆధార్ కార్డు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మారిందని ప్రభుత్వ పథకాలు పొందలన్న, పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్న, ఇతర గుర్తింపు పత్రాలు తీసుకోవాలన్న, బ్యాంకులో ఖాత తెరవాలన్న, బ్యాంకులో రుణాలు తీసుకోవాలన్న, చివరకు మహిళలకు ఆర్టీసీ బస్సులో ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణాన్ని కూడా ఆధార్ కార్డు అవసరం పడుతుందని అన్నారు. మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడం వలన మండల ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ సెంటర్ బీబీనగర్ మండల కేంద్రంలో లేకపోవడం వల్ల ప్రతి చిన్న విషయానికి భువనగిరి వెళ్లవలసి వస్తుందని, తీరా అక్కడికి వెళ్లాక ఇంటర్నెట్, ఇతర సాంకేతిక సమస్యలతో పనులు జరగడం లేదని, ఇలా రోజుల తరబడి భువనగిరికి వెళ్ళవలసిన పరిస్థితి ఉప్పందమవుతున్నదని, ప్రజలు దీంతో వ్యాయ ప్రయాసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేయాలని కోరారు.

## దాన్యము కొనుగోలు కేంద్రాలను పూర్తి చేయాలి

*నూతనకల్.. మే 29 ప్రభాతవార్త...*



రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యపు కొనుగోలు కేంద్రాలను పూర్తి చేయాలని సూర్యాపేట ఆర్డిఓ ఆర్ వేణు మాధవరావు అన్నారు గురువారం మండల పరిధిలోని తాళ్ల సింగారం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రెండు రోజుల్లో దాన్యం కొనుగోలు పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు అనంతరం తాళ్ల సింగారం రైతు వేదికలో భూ దార్ నమోదు ప్రక్రియను పరిశీలించి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా నమోదు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు అనంతరం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని పరిశీలించి నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసరావు వ్యవసాయ అధికారి మురళి బాబు రైతులు ఆయాశాక అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తండాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

*మేళ్లచెరువు మే 29 ప్రభాతవార్త*



మండలంలోని ఎర్రగట్టుతండాలో గురువారం ఉపాధి హామీ పనులను, నర్సరీలను, పల్లె ప్రకృతి వనమును, గతంలో నాటిన వనమహోత్సవం , హరితహారం మొక్కలను, పురవీధుల పరిశుభ్రత, శానిటేషన్ పనులను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ తండాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఉపాధి హామీ నిధులను, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను సక్రమంగా ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. నర్సరీమొక్కలను శ్రద్ధగా పెంచాలన్నారు. దోమలను నివారించేందుకు పురవీధుల, మురికి కాలువల, గ్రామ పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ మోసిన్‌తోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**.నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా**

**ఎమ్మెల్యే బాలు నాయక్**

*చింతపల్లి,29మే.ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం నిరేపేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాయిసుమంగళిగార్డెన్స్ లో మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలునాయక్ హాజరై కార్యకర్తలు ముఖాముఖి నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్న సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయలకు సబ్సిడి గ్యాస్‌సిలిండర్, రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫి చేసి ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న తనకు, ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులను కోరారు. అదేవిదంగా మండలాల్లోని రోడ్లు, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, వ్యవసాయం మెరుగుపరచడమే తన ప్రాథమిక



లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి పనులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీకోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ వ్యతిరేక శక్తులు కొందరుఏకమై పార్టీ ప్రతిష్టను దిగజార్చి పార్టీని చీల్చేందుకు కుట్రలు చేస్తున్నారని, ఆ దుష్ట శక్తులకుట్రలను తిప్పికొట్టేవిదంగా మన తదుపరి కార్యాచరణ ఉండాలని దిశానిర్దేశం చేశారు. మండల, గ్రామ పంచాయతీల అభివృద్ధి ఇప్పటికే హామీ ఇచ్చిన కార్యక్రమాలు దాదాపు పూర్తిచేయడం జరిగిందన్నారు. అలాగే ఇంకా మిగిలిఉన్న గ్రామాభివృద్ధి కార్యక్రమాలు తన దృష్టికి తీసుకురావాలని, ఆ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నిర్ణయాలు, పథకాలు సోషల్ మీడియాద్వారా ప్రజల్లోకి తీసెకెళ్లే బాధ్యత మీది, అర్హులైన కార్యకర్తలను



ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దే బాధ్యత నాదని అన్నారు. అలాగే దేవరకొండనియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, పార్టీలకు అతీతంగా పనిచేసి మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ప్రతి కార్యకర్తకు, ప్రజలందరికీఅందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ జడ్పీటిసి హరినాయక్, మాజీ వైస్ ఎంపిపి యాదిగౌడ్, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, వెంకట నర్సింహారెడ్డి, గుండ్లపల్లి నర్సి రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, మాస భాస్కర్, కేశరావు శ్రీను, జంగిడి నర్సింహ, నల్ల సుధాకర్‌రెడ్డి, మల్లేష్, శేఖర్, మాజీ ఎంపిపి రవి, తాజా మాజీ బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటిసిలు ,ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## చిన్నారులను ఆశీర్వదించిన జాజుల



*మునుగోడు, మే 29 (ప్రభాత వార్త)*

మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కుంభం దయాకర్ రెడ్డి, వాణి దంపతుల కుమారుడు మరియు కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం గురువారం స్థానిక మండల కేంద్రంలో ఉన్న పి. ఆర్. ఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్, జాజుల ప్రభాకర్, వీరమల్ల కార్తీక్, వీరమల్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దు

*మునుగోడు మే 29 ప్రభాత వార్త*



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని మునుగోడు మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు మిర్యాల వెంకన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత కొన్ని రోజులుగా ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే వార్తలు మీడియాలో ప్రచారంలోకి వస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీలోకి చేరితే, ఆమె టిఆర్ఎస్ పార్టీకి కోవర్టుగా (గుప్త సహకారిగా) పని చేసి, కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉందనీ అన్నారు. గతంలో ఆమె పలు కేసులలో ఆరోపణలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. అటువంటి వ్యక్తిని పార్టీలోకి తీసుకుంటే, పార్టీలో అంతర్గత విభేదాలు, పంచాయతీలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. చివరకు పార్టీకి హాని కలిగించి, మళ్లీ టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వడం ఖాయం." అని తెలిపారు. ఈ కారణాల వల్ల కల్వకుంట్ల కవిత ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించవద్దని కాంగ్రెస్ అధిష్టానాన్ని మీడియా వేదికగా కోరారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



*చండూరు రూరల్,29మే.ప్రభాతవార్త:*

రాష్ట్రప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇల్లులేని నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. గురువారం చండూరుమండలం ఉడతలపల్లి గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి, ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. లబ్దిదారులు కుక్కల బొజ్జమ్మ, ఓంకార్‌లతో ముఖాముఖి మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు రావడంపట్ల వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా బేస్‌మెంట్ బిల్లుల అందాయా అని లబ్దిదారులను అడిగారు. గత 10సంవత్సరాలుగా గుడిసెలో నివసిస్తున్నామని ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంపట్ల లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, బేస్మెంట్ బిల్లు వచ్చిందని తెలిపారు. గ్రామానికి 65 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా, ఇప్పటివరకు 11 బేస్మెంట్లు పూర్తయ్యాయి. బేస్మెంట్‌ల బిల్లులు చెల్లింపులుకూడా పూర్తి చేసినట్లు అదికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌వెంట గృహనిర్మాణశాఖ పిడి రాజ్‌కుమార్, ఇన్చార్జ్ ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ కిరణ్మయి, తదితరులు ఉన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

*గట్టుప్పల్,29మే.ప్రభాతవార్త:*

తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి అన్నారు. మైనర్లు వాహనాలు నడపడంవల్ల జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు జాగ్రత్తవహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా వాహనాలు నడపడం చట్టపరంగా నిషేధమని గుర్తు చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులదే బాధ్యత వహించాల్సి వస్తుందని, అలాంటి సందర్భంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహన యజమానులు చట్టాలను గౌరవించి పిల్లల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తపడాలని ఎస్ఐ కోరారు.

## నగేష్ సేవలు మరువలేనివి

*గట్టుప్పల్, 29మే. ప్రభాతవార్త:*



సిపిఎం పార్టీ గట్టుప్పల్ మండల కమిటీ సభ్యుడు, సిఐటియు మండల కన్వీనర్, జిల్లా కమటీ సభ్యుడు కక్కునూరి నగేష్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. నగేష్ మృతదేహానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. నగేష్ ప్రజలకోసం చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతిపార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన ఆశయసాధన దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. నగేష్ పార్టీ విలువలకు కట్టుబడి ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పని చేసిన నేత అని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నివాళులర్పించినవారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, చండూరు మండల కార్మదర్శి జెర్రిపోతుల ధనుంజయ, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదిర్శ కట్ట నర్సింహ, సిపిఎం నాయకులు మొగుదాల వెంకటేశం, కర్నాటి సుధాకర్, పగిళ్ల భిక్షం, ఎండి రబ్బాని, కర్నాటి వెంకటేశం, ఏర్పుల సైదులు, రాచమల్ల వెంకట్‌రెడ్డి, పెద్దగాని నరసింహ, ఇతర కార్యకర్తలు వల్లూరి శ్రీశైలం, అచ్చిన శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, అచ్చిన బీరప్ప. సైదులు, శంకర్, శ్రీను, యాదయ్య, ముత్యాలు, పెద్దులు, రాములు, శ్రీశైలం, కృష్ణయ్య, శ్రీకాంత్, వెంకటేశం, యాదయ్య, యాదిరెడ్డి, గుంటోజు విశ్వనాథం, అబ్బయ్య, శంకరప్ప, వీరమల్ల భిక్షం తదితరులు ఉన్నారు.

## బూటకపు ఎన్‌కౌంటర్లతో ఉద్యమాలను ఆపలేరు

*గార్ల, మే29 ప్రభాతవార్త:*

అక్రమ నిర్భందాలు, బూటకపు ఎన్‌కౌంటర్లతో ఉద్యమాలను ఆపలేరని న్యూడెమక్రిసి జిల్లా నాయకులు గుగులోత్ సక్రు అన్నారు. కాచనపల్లి అమరవీరుల 34వ వర్థంతి సందర్భంగా అంజనాపురం గ్రామసమీపంలో మంగిలాల్ అద్యక్షతన సక్రు, గోపాలపురం గ్రామంలో శంకర్ అద్యక్షతన ఏర్పాటు చేసిన వర్థంతి సభలో గ్రామకార్యదర్శి సిహెచ్ గణేష్, మండల నాయకులు ఎం. వీరభద్రం పాల్గొని మాట్లాడారు. నిర్భందాలతో ఉద్యమాలను ఆపాలని, అక్రమ ఎన్‌కౌంటర్ల పేరుతో విప్లవకారులను చంపినా ఉద్యమాలు, వారి ఆశయాలన చంపలేరన్నారు. తొలుత అమరవీరుల జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళ్ళుఅ అర్పించారు.

## సబ్సిడీపై జనుము,జీలుగ విత్తనాలు

*చింతపల్లి,29మే.ప్రభాతవార్త:*



సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు వేయడంవల్ల భూమి సారవంతం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు జనుము, జీలుగ విత్తనాలు 50శాతం సబ్సిడీపై చింతపల్లి సొసైటీలో అందుబాటులో ఉన్నాయని, పచ్చిరొట్ట జీలుగ ఖరీఫ్ సీజన్ 2025కి 20క్వింటాళ్లు జీలుగ 10 క్వింటాల్ జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జీలుగు విత్తనాలు 30కెజిల బ్యాగు సబ్సిడిపోను 2137రూపాయలు, జనుము విత్తనాలు 40కెజిల బ్యాగు సబ్సిడిపోను 2055 రూపాయలకు అందుబాటులో ఉందని తెలిపారు. విత్తనాలు తీసుకోవాలనుకునే రైతులు తమ పట్టాపాస్ పుస్తకం, ఆధార్ జీరాక్స్ కాపీలతో రైతువేదికనందు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# చిన్న మొత్తం భీమాతో ధీమా : ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్



చిట్యాల, మే 29, ప్రభాతవార్త

చిన్న మొత్తం భీమాను కట్టినట్లయితే వినియోగదారుడు ధీమాగా ఉండొచ్చని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ కే శివ కృష్ణబాబు అన్నారు. మండలంలోని వట్టిమర్తికి చెందిన పల్లపు వెంకన్న ఎస్బిఐ లో 1000 రూపాయలతో ప్రమాద భీమా పాలసీ తీసుకున్నాడు. గత ఏడాది వట్టిమర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అయన పేరిట భీమా పాలసీ ఉండటం తో రూ. 20 లక్షల ప్రమాద భీమా మంజూరైనది. దానికి సంబంధించిన చెక్కును గురువారం చిట్యాల ఎస్బిఐ శాఖలో మృతుడి భార్య ముత్తమ్మ, కుమారుడు మహేష్ లకు రీజనల్ మేనేజర్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద భీమా పాలసీ ని తీసుకున్నట్లయితే ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగితే భీమా ఉన్నవారికి ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. దాంతో భీమా కలిగిన వ్యక్తి ప్రమాద భీమా డబ్బులు మంజూరవుతాయన్నారు. రూ. 1000 ప్రమాద భీమా కడితే రూ. 20 లక్షల భీమా వర్తిస్తుందని, వెంకన్నకు కూడా మంజూరైనాయని తెలిపారు. పాలసీ తీసుకున్న వెంకన్న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఆర్థికంగా వెనుకబడటం తో భీమా సొమ్ము ఎంతగానో ఉపయోగపడిందన్నారు. రూ. 1000 తో రూ. 20లక్షలు, రూ. 2000లతో రూ. 40 లక్షల భీమా వర్తిస్తుందని చిన్న మొత్తం తో భీమా పాలసీ తీసుకుంటే కుటుంబానికి ధీమా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు భీమా పాలసీని తీసుకోవాలని అన్నారు. తమ బ్యాంకు వినియోదారులకు కూడా ప్రమాద భీమా పాలసీని తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో చిట్యాల ఎస్బిఐ మేనేజర్ ఎల్ దేవి వరప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సిబ్బంది మహేందర్, ఆశ, శ్రీనివాస్, ఆకాష్, ప్రవీణ్, శ్రీకాంత్, లక్ష్మి ్మ పాల్గొన్నారు.




## చిన్నారులను ఆశీర్వదించిన ప్రసన్న రాజ్



కట్టంగూర్, మే 29, ప్రభాతవార్త

రామచంద్రాపురం గ్రామానికి చెందిన మేకల రాజుచందన కుమారులు విగ్నేశ్వర, రాఘవేంద్ర లకు నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవ కార్యక్రమానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అదేవిధంగా మండలంలోని కలిమేర గ్రామానికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ కమ్మంపాటి యాదయ్య గౌడ్ కుమారుడి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్, చెరుకు వెంకటాద్రి, చెవిగొని శంకర్ గౌడ్, చింతమల్ల శ్రీను, చింత నాగార్జున, తండు సోములు గౌడ్ , పెరక సుధీర్, పెరిక నగేష్, చింత ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ పై అలెర్ట్ ముందస్తు ఏర్పాట్లు..




....!!ప్రభాతవార్త నకిరేకల్ మే 29

వివిధ రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాగం అలర్ట్ అయ్యింది, జిల్లాలో ఎక్కడ కూడా కోవిడ్ కేసులు నమోదు కాలేదు, అయినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలతో నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు, మిర్యాలగూడ దేవరకొండ నాగార్జునసాగర్ నకిరేకల్ ఏరియా ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలపై ఆరా తీసింది, ఇప్పటికే దేవరకొండ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షల కోసం కిట్లు 10 బెడ్లతో ఐసోలేషన్ వార్డును సిద్ధం చేశారు

## వ్యాసరచన పోటీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 29

ఈనెల 31న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన సందర్భంగా నార్కెట్పల్లి ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలు ఏర్పాట్లు చేసినట్లు, విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు వ్యాసరచన పోటీలో పాల్గొని బహుమతులను గెలుచుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సర్వర్ అన్నారు. ఈ కార్యక్రమం లో నార్కెట్పల్లి మండలం లోని హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనాల నీ సామజిక సేవ పై అవగాహన ఉన్నవారందరూ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఉదయం :9:30 హాజరుకావాలని,గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ఇవ్వబడు నని తెలిపారు ఈ కార్యక్రమ నిర్వాహకులు ఎండీ సర్వర్ అలీ మైనారిటీ నాయకులు నార్కెట్పల్లి. మరిన్ని వివరాల కొరకు ఫోన్ నంబర్ : 9059872054 పై సంప్రదించ గలరని తెలిపారు.

## సేవలకు చిరునామా వాసవి క్లబ్



నార్కట్పల్లి ప్రభాతవార్త మే 29

నిరుపేదలకు సేవ చేయడమే వాసవి క్లబ్ లక్ష ్యమని నల్లగొండ జిల్లా104 గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ్మ అన్నారు గురువారం నార్కట్పల్లి మండల కేంద్రంలోని నూతన వాసవి క్లబ్ కార్యవర్గం ఏర్పాటు చేశారు వాసవి క్లబ్ నూతన అధ్యక్షునిగా పల్లెర్ల ప్రవీణ్ కుమార్ కార్యదర్శిగా మంచుకొండ సంతోష్ కుమార్ కోశాధికారిగా గొర్రె వెంకన్నను ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నార్కట్పల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా వాసవి క్లబ్ ఎన్నో సేవా నిరుపేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారని వారుఅన్నారు నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నో కార్యక్రమాలు చేసి వాసవి క్లబ్ పేరుని నిలబెట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల మహాసభ అధ్యక్షులు బిల్లా కంటి శ్రీకాంత్ అమ్మల కోల దేవాలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ జిల్లా వైస్ గవర్నర్ వీరలి సతీష్ తాళ్లపల్లి రాములు డిఐ నూనె కిషోర్ బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆశీర్వాదం





కట్టంగూర్, మే 29, ప్రభాతవార్త

మండలంలో జరిగిన పలు శుభకార్యాలలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని ఆశీర్వాదం అందజేశారు. మండలంలోని గార్లబాయ్ గూడెంనకు చెందిన మాజీ సర్పంచ్ బోడ సరితాయాదగిరి కుమారుడు కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన విద్యా కమిటీ మాజీ చైర్మన్ చెందిన ఖమ్మంపాటి యాదగిరి గౌడ్ కుమారుని నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్, పాల్వాయి లింగారెడ్డి, వడ్డే ఏసీ సైదిరెడ్డి, తేలు సత్తయ్య, మంగదుడ్ల వెంకన్న,గుండగోని రాములు, నకిరెకంటి నరసింహ, అంతటి శీను, ఎడ్ల చిన్న రాములు, పెద్ది మల్లేష్ గౌడ్, శ్రీరామోజు సత్యనారాయణచారి, పోతరాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరోజనమ్మ మృతికి బలరామ్ సంతాపం

కట్టంగూర్, మే 29, ప్రభాతవార్త

మండలంలోని మాణిక్యాలమ్మగూడెంనకు చెందిఅవ్వట సరోజనమ్మ అకాల మరణం చెందగా ఆమె మృతదేహానికి మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ



సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ సర్పంచులు గాదనబోయిన యాదయ్య, పులకరం లింగస్వామి, లింగస్వామి, వనం రాజు, డెంకలి వెంకన్న, డెంకలి శంకర్ పాల్గొన్నారు.

## వరిపంటపై చిన్న చూపు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం.

ప్రభాతవార్త కేతేపల్లి మే 29



కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలో దక్షి ణాది రాష్ట్రాల్లో అత్యధికంగా పండించే వరి పంట పై చిన్న చూపు చూపింది అని పత్రికా సమావేశంలో తెలియజేసిన టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబిల్లి మహేందర్ రెడ్డి, దక్షి ణాది రాష్ట్రాలనే అత్యధికంగా తెలంగాణలో వరి పంట పండించి దేశంలోనే అగ్రగామిగా ఉన్న రాష్ట్రానికి వరి పై మద్దతు ధర 69 రూపాయలు మాత్రమే ప్రకటించి చిన్న చూపు చూసింది,గతంలో స్వామినాథన్ సిఫార్సు చేసిన కమిషన్ నివేదిక ప్రకారం వరికి 2800 వందలు మద్దతు ధర ఇస్తేనే రైతుకు గిట్టుబాటు ఉంటుందని సిపార్సు చేసినా,కేంద్రం వరిపై చిన్న చూపు చూసింది, పెరిగిన ధరలతో కూలీల కొరతతో, ఇబ్బందికరంగా సాగు ఖర్చు రైతుకు భారంగా మారిన వరి పంటను, ఇప్పటికైనా కేంద్రం పునరాలోచన చేసి వరికి మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

## సీ .సీ. రోడ్డు పనులు ప్రారంభం



శాలిగౌరారం. ప్రభాతవార్త .మే 29

బేస్తవారం రోజు శాలిగౌరారం మండలం బండమీది గూడెం గ్రామంలో విళినిబిళీ నిధుల క్రింద భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల .కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి .శాసనసభ్యులు మందుల సామేలు ద్వారా మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ .ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపీపి. భూపతి అంజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు కడారి అంజయ్య,సిరందాసు రాజు,బండమీది గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వీరారెడ్డి, మాజీ వార్డు సభ్యులు కప్పల యాదగిరి,నాయకులు బుక్కరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన దానంఎంతో ఆనందదాయకం

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 29

ప్రతిరోజు మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నార్కట్పల్లి గ్రామ పట్టణ కేంద్రంలో నిత్యం మధ్యాహ్నం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం



నిర్వహిస్తున్న సందర్భంగా నేడు ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో కుంకుడు పాముల బొక్కోనీ గూడెం రామన్న పేట మండలం వాస్తవ్యుడు నాతి పరశురాం గౌడ్ శోభారాణి పెళ్ళిరోజు సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్న ప్రసాదం చేయడం జరిగింది.ఈ రోజు నిజమైన నిస్సహాయులు బిక్షాటన చేసే వారి ఆకలీతో వున్నవారు కడుపు నిపింటం నా అదృష్టం గా భావిస్తున్నాను..ఇక మా ఇంట్లో ఎలాంటి ముఖ్య రోజులు ఉన్నా ఇలాగే అన్నదానం చేస్తాను అని నాతి పరశురాం తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డే భూపాల్ రెడ్డి , నార్కెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భారత్ గౌడ్ మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చులు, సట్టు సత్తయ్య,బింగి కొండయ్యా, మహమ్మద్ సర్వర్,కొప్పు శ్రవణ్, పుల్లెంల క్రిష్ణయ్యా, తదితరులు పాల్గొన్నారు

# పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటపై అవగాహన

*నిడమనూరు ప్రభాతవార్త మే29,*

నిడమనూరు మండలకేంద్రం రైతు వేదిక లో నిడమనూరు వ్యవసాయ విస్తరణ అధికారి దండెం విజయచంద్ర రైతులను ఉద్దేశించి గురువారం ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట మార్పిడి, ప్రత్యమ్నాయ పంటలపై అవగాహన ఉండాలని అన్నారు. రైతులు వానాకాలంలో కాలువ నీళ్లు రాని పక్షంలో వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచుకోవడం తో పాటు నీటి ఆదా అవుతుందని అన్నారు రైతులు విత్తనాలు ఎంపిక చేసు కొనేటప్పుడు . అధిక దిగుబడి రకాలు ఎంచుకోవాలి, దానిద్వారా మంచి దిగుబడి సాధించి లాభాలు పొందవచ్చు పట్టా కలిగి ఉన్న రైతు ఫార్మర్ రిజిస్టర్ చేసు చేసుకోవాలి. రిజిస్టర్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏ ఎమ్ కిసాన్ ఫజల్



బీమా, అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి, నరసింహారెడ్డి, కోటేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వీడని చిక్కుముళ్ళు

### రైతులకు తప్పనిరుణమాఫీ తిప్పలు

### సాంకేతిక సమస్యలతో నిలిచిన కోట్లాది రూపాయల నిధులు

### స్పష్టత ఇవ్వనిఅధికారులుసందిగ్ధతలో అన్నదాతలు

*భువనగిరి ,మే 29 ప్రభాతవార్త:*






ఏండ్లు గడిచిపోతున్న రుణమాఫీలో నెలకొన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించే నాధుడే కరువయ్యారు. దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించడం లేదన్న చందనంగా రైతుల పరిస్థితి నెలకొన్నది.ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ,సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోసుమారుగా 17,040 గ్రామాల్లో రుణమాఫీ నిధులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. నెలలు గడిచిపోతున్నా సహకార సంఘాల్లో పంట రుణాల పొంది రుణమాఫీకి అర్హత పొంది మాఫీ నిధులను పొందలేని రైతులు నిత్యం బ్యాంకులో చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు.ఏడాది మరిచిపోతున్న రుణమాఫీ నిధుల చిక్కు మూడులు మాత్రం వీడడం లేదు. ఎన్నికల్లో ఇచ్చినహామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబానికిరూ.2లక్షల రుణామాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది . ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 76 వేల 660 మంది రైతులకు నాలుగు విడతల్లో 628.72కోట్ల నిధులను రైతుల ఖాతాలో జమ చేసింది . కాగా సాంకేతిక కారణాలతో మొదటి విడత లో 314 రైతుల గాను ఒక కోటి 42 లక్షల 91వేల 815 ,రెండో విడతలో 136 మంది రైతుల గాను ఒక కోటి 33 లక్షల 36,వేల 281,మూడో విడతలో 57 మంది రైతులకు గాను 57 లక్షల 87వేల 767రూపాయలు ,నాలుగో విడతలో 375 మంది రైతులకు గాను రెండు కోట్ల 45 లక్షల 31వేల 932 రూపాయలు సాంకేతిక కారణాల తప్పిదాలతో ఆరు నెలలు గడిచిపోతున్న రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలో జమ నోచుకోకుండా పోయాయి .ప్రభుత్వం ఇప్పటికి రుణమాఫీ నిధులనునాలుగు విడతల్లో జమ చేసినట్లు నివేదికలువెల్లడిస్తున్నా.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మాత్రం నేటికిరూ.50వేల లోపు రుణాలు పొంది, ప్రభుత్వంప్రకటించిన రుణమాఫీ జాబితాలో చోటు దక్కని సంఘటనలో యాదాద్రి భువనగిరి జిల్లాలో కో కొల్లాలుగా ఉన్నాయి.రుణాలు పొందిన రైతుల వివరాలనుకేవైసీలను నమోదు చేయడంతో ఆపరేటర్లుచేసిన తప్పిదాలకు అనేకమంది రైతులురుణమాఫీ పథకంలో ప్రయోజనం పొందకుండాపోయారు. ప్రభుత్వం ఒకవైపు రుణమాఫీనిధుల ప్రక్రియలో ఏ ఒక్క అర్హత కలిగినరైతులకు రుణమాఫీ జరగలేదని ఫిర్యాదులురావద్దంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన నేటికీ అనేక మంది రైతులు రుణమాఫీ నిధుల ప్రయోజనం పొందడానికి అర్హత సాధించినప్పటికీ పొందలేకపోయిన సంఘటనలు ఉన్నాయి.బ్యాంకర్లు చేసిన తప్పిదాలను సరిచేయడానికి స్పష్టమైన విధివిధానాలు జారీ చేయక పోవడంతోతాము ఏమీ చేయలేమని క్షేత్రస్థాయిలోనిబ్యాంకు సిబ్బంది చేతులు ఎత్తేస్తున్నారు.ప్రభుత్వం 4 విడతలుగా రుణమాఫీ నిధుల నువిడుదల చేసినా తమకు 50వేల లోపు పంటరుణాలు పొందిన ఎందుకు మాఫీ జరగడంలేదంటూ సంబంధిత అధికారులు నిలదీస్తే సరైనసమాధానం చెప్పకుండా చేతులు దులుపుకుంటున్నారేతప్ప స్పష్టమైన పరిష్కార మార్గంచూపక పోతుండడంతో అన్నదాతలు అధికాయంత్రాంగంపై దుమ్మెత్తి పోస్తున్నారు. కేవైసీనమోదు చేయడంలో దొర్లిన తప్పిదాలఫలితంగా కుటుంబాలకు సంబంధం లేని ఇతరమండలాల రైతుల వివరాలు జమ కావడంతోఅనేక రైతు కుటుంబాలకు రుణమాఫీ నిధులుఅందని ద్రాక్షలా మారాయి. యాదాద్రి భువనగిరిజిల్లాలో ఇప్పటి వరకు 76,660 మందిరైతులకు రూ.628.72 కోట్లు రైతులఖాతాల్లో జమ చేసినట్లు అధికారుల గణాంకాలువెల్లడిస్తున్నాయి. ఇందులో మొదటి విడత36,081 మందికి రూ. 197,53,రెండవ విడతలో 19,580 మంది రైతులకురూ.192.06 కోట్లు, మూడవ విడత12,855మంది రైతులకురూ. 160.50 కోట్లు, నాలుగవ విడత7620 మంది రైతులకు రూ.7,11, 14,295చొప్పున రుణమాఫీ నిధుల రైతుల ఖాతాలోజమ అయ్యాయి. వాస్తవంగా నవంబర్ 30,2024న సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిరూ. 2లక్షల లోపు రుణాలు కలిగిన ప్రతి రైతుకుటుంబానికి సంబంధించిన నిధులను రైతులఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టమైన ప్రకటజారీ చేసి 6 నెలలు గడిచిపోతున్నాఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేకమంది రైతులకురుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమకునోచుకోకుండా పోవడంతో క్షేత్రస్థాయిలో రైతునుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం సాంకేతిక కారణాలతో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిలిచిపోయిన 882 రైతులకు సంబంధించిన రెండు కోట్ల 45 లక్షల 31 వేల 932 రూపాయలు సైతం రైతుల ఖాతాలో సర్దుబాటు చేయడానికి సంబంధిత అధికారులు మీనా మేషాలు లెక్కిస్తున్నారని సర్వత్రావిమర్శలు వెలువెత్తుతున్నాయి. రెండు లక్షలకు పైగా రుణాలున్న రైతులందరూ 2 లక్షలకు మీద ఉన్న రైతులందరూ దొరికిన చోటల్లా అప్పులు, సప్పులు చేసి బ్యాంకులకు బకాయిలు చెల్లించినప్పటికీ ఏ ఒక్క రైతు కు కూడా రుణమాఫీ పథకంలో ప్రయోజన కలగకుండా పోవడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు సంబంధించికేవైసీలో నమోదులో దొర్లిన తప్పులను సరిచేసిప్రభుత్వం ప్రకటించిన రూ. 2లక్షల రుణమాఫీనిధులను సకాలంలో రైతుల ఖాతాలో జమ చేసిక్షేత్రస్థాయిలో నెలకొన్న ఆందోళనలకు ఏ మేరకుపరిష్కార మార్గం చూపుతారో వేచి చూడాల్సిందే.

## నల్లగొండ వార్త

# వైభవంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు మే 29 ప్రభాతవార్త*



స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవల ఉత్సవ కార్యక్రమాలు, పంచామృత అభిషేకములు, హారతులు, శ్రీదత్తాత్రేయస్వామి వారికి సహస్రనామ అర్చనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువం ...నశర్మ,శివధనుం జయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడు సూర్యాపేటకు మంత్రుల రాక

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సమీక్ష సమావేశానికి ముగ్గురు రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రహదారులు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు వస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ గృహాలు, భూభారతి చట్టాలకు సంబంధించి సమీక్ష నిర్వహించనున్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*చౌటుప్పల్, మే 29 ప్రభాతవా*

రైతుల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా రైతులు పండించే 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరను పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం చౌటుప్పల్ పట్టణంలో బిజెపి నాయకులు ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పంటల కనీస మద్దతు ధరల పెంపు వివరాలను వారు వెల్లడించారు. క్వింటాల్ వరి ధాన్యం కు రూ. 69, జొన్నలు రూ. 328, సజ్జలు రూ. 150, రాగులు రూ. 596, వేరుశెనగ 480, మొక్కజొన్న రూ. 175, కంది పప్పు రూ. 450, పెసర్లు రూ. 86, మినుములు రూ. 400, పొద్దు తిరుగుడు రూ. 441, సోయాబీన్ రూ. 436, కుసుమలు రూ. 579, ఒలిసెలు రూ. 820, పత్తి క్వింటాల్‌కు రూ. 589 పెంచినట్లుగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, మండలం అధ్యక్షులు కైరంకొండ అశోక్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఆలే చిరంజీవి, రిక్కల సుధాకర్ రెడ్డి, చినుకుని మల్లేష్, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, కాసుల వెంకటేశం, వనం ధనంజయ, కడారి ఐలయ్య, పబ్బు వంశీ, కడవేరు పాండు, గుండెబోయిన వేణు, పర్నే గాయత్రిరెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, పోలోజు భాస్కరాచారి, పర్ని శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాదం తప్ప బిజెపికి ప్రజా సమస్యలు పట్టవు

**..సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి ..ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

*మునుగోడు మే 29 ప్రభాత వార్త*

భారతదేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించడమే తప్ప దేశ ప్రజల సమస్యలు బిజెపి ప్రభుత్వానికి పట్టవని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ఆరోపించారు గురువారం సిపిఐ 15వ మహాసభను మండలంలోని సింగారం గ్రామంలో ఏర్పాటు చేశారు ఈ మహాసభకు ఆయనతోపాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరయ్యారు ముందుగా అమరజీవి కామ్రేడ్ జినుకుంట్ల సాయిలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. దేశంలో బిజెపి ఎంఐఎం సహకారంతోనే మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఎంఐఎం పార్టీకి బిజెపికి లోపాయికరంగా ఒప్పందాలు ఉన్నాయని అన్నారు. గత కొన్ని రోజులుగా నక్సలైట్ల స్థావరాలు పై గురిపెట్టి విదేశీ శత్రువుల మీద దాడి మాదిరిగానే నక్సలైట్లను హతం చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపికి ప్రతిపక్షంలో ఉన్న వైయస్సార్సీపీకి ఈ రెండు బిజెపి సపోర్ట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా ఆంధ్రాలో కొత్త భనక చర్ల ప్రాజెక్టు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడం దారుణం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రంలో నూతనంగా నిర్మించబోయే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర



అభివృద్ధి కోసం కేంద్రంలో ఉన్న బిజెపి సహకరించడం లేదని పేర్కొన్నారు. బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీతో లౌకికవాదంగా సిపిఐ పనిచేస్తుందని అన్నారు. యురేనియం కోసమే నక్సల్స్ పై దాడి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం... ఖమ్మం భద్రాచలం చత్తీస్గడ్ అడవులలో యురేనియా తవ్వకాల కోసం అడవిలో ఉన్న నక్సల్స్ ను ఏకతాటిగా బిజెపి ప్రభుత్వం హతం చేస్తున్నారని అన్నారు. నక్సల్స్ ని హతమార్చకుండా ప్రజా సంఘాలతో బిజెపి ప్రభుత్వం చర్చలు జరపాలని అన్నారు. గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ సంస్థలను సపోర్ట్ చేస్తూ దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. దేశంలో ఉన్న మౌలిక సమస్యలు నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుండా సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా మత విద్వేషాల పరిపాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు రైతులకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం వ్యవసాయ చట్టాలు తీసుకువస్తే దేశవ్యాప్తంగా రైతాంగం కదిలి ఢిల్లీలో ఆరు నెలల పాటు ధర్నాలు రాస్తారోకాలు చేయడం వల్ల మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. సిపిఐ 100 సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లాలో రావి నారాయణరెడ్డి సాకలి ఐలమ్మ ఇలా అనేకమంది అసమాన త్యాగాలు చేశారని అన్నారు నల్లగొండ



జిల్లా అనగానే ఎర్రజెండా కేంద్రంగా భారతదేశంలో నల్లగొండ జిల్లా ప్రసిద్ధి గాంచిందని అన్నారు నల్గొండ జిల్లాలో మునుగోడు నియోజకవర్గం కూడా అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలు అసమాన త్యాగాలతో ముందుకు పోతున్నారని అన్నారు. ప్రస్తుతం రాజకీయ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ మారుతున్న పరిస్థితి ఎర్రజెండాను పట్టిన ప్రతి నిరుపేద కార్యకర్తలు పార్టీలు మారకుండా నిరుపేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాను పట్టుకొని నీతి నిజాయితీగా పనిచేస్తున్నారని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించాలని అన్నారు. ఈ సమావేశం మండల కార్యవర్గ సభ్యుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ మండల మహాసభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కురుమిద్ది శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, బులుగురి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, బొమ్మర గోని లాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, మండల సహాయ కార్యదర్శి మందుల పాండు, మండల కార్యవర్గ సభ్యులు బండమీది యాదయ్య, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాస్, వనం వెంకన్న, ఎండి జానీ, బులుగూరి వంశీకృష్ణ, బండారి శంకర్, పాల్గొన్నారు.

# భవిత కేంద్రం తనిఖీచేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

*మర్రిగూడ,29మే.ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె మర్రిగూడ మండలం కొట్టాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. కాగా కొట్టాల గ్రామానికి ఇందిరమ్మఇళ్ల పథకం కింద 55 ఇండ్లు మంజూరుకాగా, ఇప్పటివరకు 18 ఇండ్లకు సంబందించి బేస్మెంట్లు పూర్తయ్యాయి. ఇందులో 10మందికి బేస్మెంటు బిల్లులు కూడా చెల్లింపులు చేసినట్లు గృహనిర్మాణశాఖ పిడి రాజ్‌కుమార్ కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్దిదారుడు దివ్యాంగుడు మేదరి రాములుతో మాట్లాడారు. 10 సంవత్సరాలనుండి తాను గుడిసెలో ఉన్నానని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని, ఇల్లు రావడంపట్ల తనకు సంతోషంగా ఉందని



తెలిపారు. లబ్దిదారులు ఆర్భాటాలకు పోయి నిర్థేశించిన కొలతలకంటే ఎక్కువగా ఇంటి నిర్మాణం చేసినట్లయితే నిర్మాణ వ్యయం పెరిగి పోతుందని, అందువల్ల నిర్దేశించినవిదంగానే ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మర్రిగూడ మండల కేంద్రంలోని పాఠశాలలో భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో చేపట్టిన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. రైలింగ్, ర్యాంపు, టాయిలెట్స్, ఆక్టివిటీరూమ్ అన్నిటిని పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను



ఆదేశించారు. భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, ముఖ్యంగా ర్యాంపు, టాయిలెట్‌స, రైలింగ్ పకడ్బందీగా ఉండాలని చెప్పారు. కలెక్టర్ వెంట గృహనిర్మాణ శాఖ పిడి రాజ్‌కుమార్, ఇన్చార్జ్ ఆర్డీవో రమణారెడ్డి, మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్, డిటి చంద్రశేఖర్, ఎంపిడివో జిసి మున్నయ్య, ఎంపిడివో బి.రవికుమార్, ఆర్ఐ పాండు రంగా రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తన ఛాంబర్‌లో పౌర సరఫరాలు, డిఎం, జిల్లాలోని అన్ని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాలలో నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు రవాణాను వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్లు ధాన్యం దిగుమతి కొరకు హమాలీలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం స్వీకరించినట్లు మిల్లర్లు ఇవ్వాల్సిన అంగీకార



పత్రాలను వెంటనే అందజేయాలని తెలిపారు. అధికారులు నిరంతరం మిల్లులు తనిఖీ చేస్తూ ధాన్యం మిల్లింగ్ ప్రక్రియలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారును ఆదేశించారు . ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



*మర్రిగూడ,29మే.ప్రభాతవార్త:*

మర్రిగూడ మండల నూతన ఎంఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన జక్కర్తి శ్రీనివాసులును స్థానిక బిజెపి నాయకులు గురువారం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు రాజేందర్ నాయక్, జిల్లా నాయకులు నారోజు కుమారస్వామి, జమ్ముల వెంకటేష్‌గౌడ్, మండల బిజెపి నాయకులు పంగ యాదయ్య, బిజెపి మండల కార్యదర్శి శోభన్‌బాబు, ఆవంచల దామోదర్, సతీష్, శ్రీరాంగౌడ్ , శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ నాంపల్లి భవిత కేంద్రం పరిశీలన



*నాంపల్లి,29మే.ప్రభాతవార్త:*

భవిత కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో చేపట్టిన నిర్మాణ పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు భవిత కేంద్రాల్లో మౌలిక వసతులు సరిగ్గా ఉండేలా చూడాలని అధికారులకు తెలిపారు. ముఖ్యంగా ర్యాంపు, టాయిలెట్స్, ఆక్టివిటిరూం, తదితర సౌకర్యాలను భవిత కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. ఎంఈవోతో పాటు ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌వెంట గృహ నిర్మాణశాఖ పిడి రాజ్‌కుమార్, ఇన్చార్జ్ ఆర్డీవో రమణారెడ్డి, ఎంపిడివో శ్రీనివాస్, డిప్యూటి తహసీల్దార్ వెంకన్న, ఆర్ఐ విజయ, తదితరులు ఉన్నారు.

## మీసేవ కేంద్రాల్లో నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవు

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*




మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ, గణపురం మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు.

# సరైన పత్రాలు లేని వాహనాలు, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీజ్

మిర్యాలగూడ. మే 29 ప్రభాతవార్త

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారు జామున మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలోని ప్రకాశ్ నగర్ కాలనిలో డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ జరిపారు. ఈ దాడుల్లో మొత్తం ఐదుగురు సీఐలు 20 మంది యస్.ఐలు సహా 280 మంది పోలీస్ సిబ్బంది, ఒక నార్కోటిక్ డాగ్ తో ఇంటింటిని సోదాలు చేశారు. ఈ సోదాల్లో సరియైన పత్రాలు లేని 98 బైక్ లు, 16 ఆటోలు, 3 కార్లు, 1 ట్రాక్టర్ తో పాటు 220 లీటర్ల మధ్యం దొరక్కా సీజ్ చేశారు. తనిఖీ ల్లో ముగ్గురు రౌడీ షీటర్స్, ఇద్దరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాల కట్టడి కొరకు పట్టణంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. సామాజిక భద్రత కోసం అనుమానిత వ్యక్తులు



కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే అద్దెలకు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐలు సోమ నర్సయ్య, పి.యన్.డి ప్రసాద్, మోతిరం, జనార్ధన్ గౌడ్, శ్రీను నాయక్, కరుణాకర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# విద్యార్థుల యూనిఫామ్ ల విషయం లో నాన్యత పాటించాలి

మాడుగులపల్లి, మే 29ప్రభాతవార్త



మండలం లోని,కుక్కడం గ్రామంలో, చైతన్య సమభావన సంఘం 2, కొండేటి పద్మ ఏర్పాటు చేసుకున్న స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ కేంద్రాన్ని విఓఏ సైదమ్మ, ప్రవళిక తో కలిసి సందర్శించి న, ఏపీఎం భాషపాక చంద్ర శేఖర్. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ,స్కూల్ యూనిఫామ్స్



స్టిచింగ్ లను త్వరగా పూర్తి చేసి జూన్ 8 వ తారీకు లోపు అధికారులకు అందచేయాలనీ, స్టిచ్చింగ్ చేస్తున్న మహిళా సంఘాల సభ్యురాళ్ళను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు, సైజులలో తేడాలు లేకుండా తరగతి కి, తగిన కొలతలతో యూనిఫామ్ లను కుట్టాలని సూచించారు. ప్రస్తుతం మండలంలో ఉన్నటువంటి జెడ్ పి ఎచ్ ఎస్,,ఎంపీపీస్, కేజీబీవీ లతో కలిపి 41పాఠశాలల్లో, బాలురకు 713 బాలికలకు 830, మొత్తం 1543 మంది విద్యార్థిని విద్యార్థులకు మహిళా సంఘాల సభ్యురాళ్ళ ద్వారా పాఠశాల, కళాశాల విద్యార్థుల యూనిఫామ్స్ లను పూర్తి చేసినట్లు తెలిపారు.

# ఈ పాస్ మిషన్ ద్వారా నే విక్రయాలు జరపాలి

## జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ కుమార్.

మిర్యాలగూడ. మే 29 ప్రభాతవార్త :,

రైతులకు నాణ్యమైన మేలైన విత్తనాలను అందుబాటులో ఉంచి వాటిని ఈపాస్ యంత్రాల ద్వారానే పారదర్శకంగా విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన డివిజన్ స్థాయి ఇన్పుట్ డీలర్ల కు నిర్వహించిన ఓరియంటేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ కు రైతులను సమాయత్త పరుస్తూ రైతుల డిమాండ్ కనుగుణంగా ఎరువులు విత్తనాలను సరఫరా చేయాలన్నారు. విత్తనాల విక్రయాలలో ఎలాంటి అక్రమాలకు పాల్పడిన, లేదా నకిలీ విత్తనాలను విక్రయించిన శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవ న్నారు. వాటిని కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని గరిష్ట ధ రకే విక్రయించి రైతులకు రసీదులు అందజేయాలన్నారు. విత్తనాలు ఎరువుల విక్రయాలను ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు పర్యవేక్షి ంచి డీలర్లు సరైన రికార్డులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిలువల



బోర్డుపై ధరల వివరాలను ప్రకటిస్తూ బిల్లులు లేకుండా ఎవరూ విత్తనాలను విక్రయించవద్దన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ వ్యవసాయ అధికారి ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు ధీరావత్ సైదా నాయక్, మాడుగులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి వేములపల్లి వ్యవసాయ అధికారులు శివకుమార్, విశ్వం, గుర్రం సరిత, కిషోర్ నాయక్, రమేష్ నాయక్, షఫీ, పలువురు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.




# నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ గోదాము ప్రారంభం

మాడుగులపల్లి, మే 29ప్రభాతవార్త



మండల కేంద్రం లోని, ఇందుగుల రోడ్డులో, నూతనంగా ఏర్పాటు చేసిన నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ ( గోదాము ), ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ (గోదాము ) ను ప్రారంభించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన రైతులనుద్దేశించి, తక్కువ ధరకు వస్తున్నాయని, నాన్యత లేని, నిషేధిత విత్తనాలను కొనుగోలు చేయవద్దని, అధిక పంటల దిగుబడికి, పంటలు, మార్చి, పంట వేయడం వలన అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన విత్తనాలను, మాత్రమే కొనుగోలు చేయాలనీ, రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోస పోవద్దని సూచించారు. ఆయన వెంట మాడుగులపల్లి వ్యవసాయ అధికారి శివరాం కుమార్, వల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి, రైతులు మొదలగువారున్నారు.

# ప్రతి రైతుకు ఫార్మర్ ఐ డీ కార్డు

మాడుగులపల్లి, మే 29ప్రభాతవార్త



మండలంలోని, కల్వల పాలెం గ్రామంలో, వ్యవసాయ విస్తరణ అధికారులచే, శుక్రవారం నాడు గ్రామం లోని ప్రతి రైతు, ఫార్మర్ ఐ డీ కార్డుకోసం, తమ, తమ భూమి పాసు పుస్తకం, బ్యాంక్ పుస్తకం, ఫోన్ నెంబర్ లింక్ తో కూడిన ఆధార్ కార్డు లను, వెంట తీసుకొని, భూమి రకం, సాగు తదితర వివారాలను నమోదు చేయించు కోవాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వ్యవసాయ సంక్షేమ పతకాలకు,ఈ ఫార్మర్ ఐ డీ (గుర్తింపు ) కార్డు కీలకం కానుందని, కావున గ్రామం లోని ప్రతి రైతు తమ భూమి, పంట, సాగు వివరాలను నమోదు చేయించుకొని ఫార్మర్ గుర్తింపు కార్డును పొందవలసినదిగా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింత కాయల సతీష్ ప్రకటనలో తెలిపారు.

# వెంకయ్య సేవలు చిరస్మరణీయం

త్రిపురారం . ప్రభాతవార్త:

పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బెజ్జికల్ మాజీ సర్పంచ్ బిట్టు వెంకయ్య సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని బెజ్జికల్ గ్రామంలో బిట్టు వెంకయ్య 34 వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో నిస్వార్థమైన రాజకీయాలను నె రిపి అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవే పరమావధిగా ప్రజల కోసం తమ జీవితాన్ని అర్పించిన నాయకుడన్నారు. సమ సమాజ స్థాపన ధ్యేయంగా ప్రజలతో మమేకమై ప్రజా ఉద్యమాలు చేపట్టి వారి హక్కుల కోసం పోరాడినఆయన స్పూర్తితో నేటి యువత నిస్వార్థమైన ప్రజాసేవలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి జానయ్య, చలమల్ల అమరేందర్ రెడ్డి, కందుకూరి అంజయ్య, వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, గజ్జె ల కోటిరెడ్డి, రవి, అవి రేండ్ల వీరయ్య, రామకృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతో అధిక దిగుబడులను సాధించవచ్చు:

మిర్యాలగూడ. మే 29 ప్రభాతవార్త:

జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉందని, అందుకు పంట మార్పిడితో పాటు అధిక దిగుబడి నిచ్చే విత్తనాల ఎంపిక, ఏనుగుల నీటి యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రికరణ, భూసార పరీక్షలు,డ్రోన్ వినియోగం తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చని హైదరాబాదులోని నార్మ్ ప్రిన్సి పాల్,శాస్త్రవేత్త డాక్టర్ జి ఆర్ రామకృష్ణమూర్తి అన్నారు. ఖిప్రయోగశాల నుంచి భూమికిఖి అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా వికసిత్ కృషి సంకల్ప అభి యా న్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 29 నుండి జూన్ 12 వరకు రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున గురువారం మండలంలోని యాదగిరి పల్లి గ్రామంలో గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ ఐసీఏఆర్ సంయుక్త ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారుల బృందం గ్రామాల్లో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కె.వి.కె సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ అన్నారు.. రైతులు కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా ఇతర ప్రత్యమ్మ మార్గాలైనా పట్టు పరిశ్రమ పై మొ గ్గ చూపాలని కెవికె పట్టు విభాగ శాస్త్రవేత్త టీ మాధురి అన్నారు. జనాభా పెరుగుదల దృష్ట్యా ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి పలు పథకాలను,రాయితీలను అందజేస్తుందన్నారు. అదేవిధంగా సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా వరితోపాటు కూరగాయలు,పండ్ల మొక్కలు పెరటి కోళ్ళు, పశువులు, చేపల పెంపకం ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. డాక్టర్ బి నిర్మల మాట్లాడుతూ రైతులు హానికరమైన ఎరువులు, పురుగు మందులను వినియోగించకుండా సేంద్రీయ ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి హాని లేని వ్యవసాయం చేయాలన్నారు. దీంతో వాతావరణ కాలుష్యం లేకుండా పంటలు పండించడంతోపాటు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను సమాజానికి అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ కే ఎన్ యామిని, ఏ ఈ ఓ రమేష్, అభ్యుదయ రైతులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నాయకులు వెంకటయ్య, వెంకట్ రెడ్డి, మహబూబా అలీ తదితరులున్నారు.

# కాలుష్యం వెదజల్లుతున్న హాట్ మిక్స్ ప్లాంట్

**నేరేడుచర్ల,మే 29,ప్రభాతవార్త:**

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామ సమీపంలో మూసీనది ఒడ్డున జడ్చర్ల-భద్రాచలం జాతీయరహదారి వెంట ఉన్న హాట్ మిక్స్ప్లాంట్ వెదజల్లుతున్న కాలుష్యంతో వాహనచోదకులు, గ్రామస్తులు ఇక్కట్లకు గురవుతున్నారు. 167 జాతీయరహదారి పక్కనే హాట్ మిక్స్ ప్లాంట్ ఉండడంతో పొగ కాలుష్యంతో ప్రయాణికులు వాహన చోదకులకు ఆటంకం ఏర్పడుతుంది. పొగ కాలుష్యం అధికంగా వెదజల్లి నప్పుడు వాహన చోదకుల కండ్లలో పడటం ఎదురెదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించకపోవడం వలన ప్రమాదాల గురయ్యే అవకాశం ఉంది. హాట్ మిక్స్ ప్లాంట్ వెదజల్లుతున్న దుర్వాసనతో కూడిన దట్టమైన పొగలతో గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని ఆందోళన వెలిబుచ్చారు. డాంబర్ మిక్స్, కంకర చిప్స్, ఇసుక కలిపి తిప్పినప్పుడు వచ్చే దుమ్ము పీల్చడం వలన ఊపిరితిత్తులకు ప్రమాదం వాటిల్లుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ ప్లాంట్ లోని డాంబర్ డ్రమ్ములు క్రింద పడి న సమయంలో నేలపై పడిన డాంబర్ లో పశువులు చిక్కుకొని పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. హాట్ మిక్స్ ప్లాంట్ వలన శబ్ద కాలుష్యంతో పాటు



వాతావరణ కాలుష్యం కూడా ఏర్పడుతుంది. గతంలో ఈ కాలుష్యంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యమైందని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని హాట్ మిక్స్ ప్లాంట్ ను గ్రామానికి రహదారికి దూరంగా తరలించి కాలుష్యం బారి నుండి రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## బీసీ సంక్షేమ సంఘం 2వ వార్డు ఇన్చార్జి నియామకం



**హుజూర్నగర్ టౌన్,మే29,ప్రభాతవార్త:**

జాతీయ బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ లోని 2వ వార్డ్ ఇన్చార్జిగా కొత్తూరి బ్రహ్మచారి ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమసంఘం నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు బీసీ భవన్లో నియామకపత్రం గురు వారం అందజేశారు.అణగారిన వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినఅనేక సబ్బండ కులాలు నేటికీ అసెంబ్లీ, పార్లమెంట్ లో అవకా శం లేకుండా పోయింద న్నారు. జనాభా దామాషా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సమాన సంక్షేమం తో పాటు ప్రాతినిధ్యం కల్పించా లన్నారు. గడపగడ పకు వెళ్లి బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారిని చైతన్య పరుస్తూ ఉద్యమాలకు సిద్ధమవుతు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమసంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి,కాలువ వెంకటేశ్వర్లు, యుగంధరాచారి, శెట్టి శ్రీనివాస్, కోలపాటి వెంకటేశ్వర్లు, కర్నే కృష్ణ, అన్నదానం గోపి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## గురవయ్య కాంగ్రెస్కు చేసిన సేవలు ఎనలేనివి

*హుజూర్నగర్టౌన్ మే 29 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి దివంగత మాజీ కౌన్సిలర్, గౌడ సంఘ నాయకుడు యరగాని గురవయ్యగౌడ్ చేసిన సేవలు ఎనలేనివని ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్రావు అన్నారు. గురువారం జరిగిన యరగాని సంతాపసభలో పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సింగిల్ విండో డైరెక్టర్గా, కౌన్సిలర్గా పనిచేసి ప్రజాసేవలో ముందు న్నారని, అనుకోకుండా అనారోగ్యంతో గురవయ్య మరణించడం బాధాకరమన్నారు. స్నేహానికి ఎంతో విలువిచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గొప్ప మిత్రుడు తమ మధ్య లేకుండా పోవడం ఎంతో బాధను కలగజేస్తుందని మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు ఎస్కె.మన్సూ ర్ అలీ, మాజీ డిసిసి కార్యదర్శి అయిల వెంకన్నగౌడ్లు అన్నారు. గురవయ్య కుమారులు నవీన్, హరీష్లను సోదరులు శ్రీనివాస్,సత్యంతోపాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పా రు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్గౌడ్ వల్లపుదాసు కృష్ణగౌడ్, బెల్లంకొండ అమర్,వట్టికూటి మహేష్గౌడ్, ఎస్కె. సైదా మేస్త్రి,కోలపూడి యోహాన్,చిట్యాల అమర్నాథ్రెడ్డి,మేళ్లచెరువు ముక్కంటి,గుండు సామ్యేల్గౌడ్,కుక్కడపు బాలకృష్ణ,కుక్కడపు మహేష్గౌడ్,చిన్నం శ్రీనివాసరా వు,పిట్టల రవి,నర్సి ంగ్ సతీష్,ములకలపల్లి జగన్,పంగ సిద్ధు,బంటుసైదులు,వీరారెడ్డి,కందుల వెంకన్న,వీరారెడ్డి,కంకణాల పుల్లయ్య,పండ్ల హుస్సేన్గౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

## ఫుట్పాత్ ల పై అక్రమణలు తొలగింపు



**గరిడేపల్లి,మే29,ప్రభాతవార్త:**

గరిడేపల్లిచీమండల కేంద్రం లో మిర్యాలగూడ-కోదాడు ప్రధాన రహదారి ఫుట్పాత్ లపై ఉన్న ఆక్రమణలను గురువారం పోలీసులు తొలగించారు. రహదారి వెంట ఉన్న దుకాణదారులంతా ఫుట్పాత్ లపై ఎలాంటి వ్యాపారాలు నిర్వహించవద్దని వ్యాపారస్తులకు ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.రహదారిపై ఎక్కడపడితే అక్కడ ద్విచక్ర వాహనాలను ఉంచరాదని ఆయన సూచించారు.వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.కారు నడిపేవారు సీట్ బెల్ట్ ఉపయోగించాలని,డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడవద్దని ఆయన సూచిం చారు.ద్విచక్ర వాహనదారులు యూటర్న్ వద్ద, రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. రోడ్డుపై ప్రమాదాలను నివారించడంలో ప్రజలు పోలీసులకి సహకరించాలని కోరారు. ఆర్టీసీబస్సులను బస్టాండ్ వద్ద ఆపాలని, పోలీస్స్టేషన్ వద్ద ఇకనుంచి ఆపవద్దని ఆర్టీసీ డిపో మేనేజ ర్లకు సమాచారం పంపినట్లు ఎస్సై తెలిపారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లకు కూడా ఇకనుంచి బస్సులు ఆర్టీసీ బస్ స్టేషన్ వద్దనే ఆపాలని సూచనలు చేశారు.కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై సురేష్రెడ్డి, పాల్గొన్నారు.

## మత రాజకీయాలతో దేశం విచ్ఛిన్నం

*హుజూర్నగర్టౌన్ మే 29 ప్రభాతవార్త*



భారతదేశంలో మత రాజకీయాలతో దేశంలో కొన్ని వర్గాల మధ్య సంఘర్షణలు పెరిగి దేశం విచ్ఛిన్నం అయ్యే పరిస్థితి పెరుగుతుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. గురువారం పార్టీ డివిజన్ కమిటి సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపిప్రభుత్వం 3వసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఎంతో గొప్పగా రూపొందించిన రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు దుగ్గి బ్రహ్మం,షేక్ యాకూబ్,వట్టెపు సైదులు,హుజూర్నగర్, మఠంపల్లి మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్,మాలోతు బాలునాయక్, నాయకులు శీలంశ్రీను,ఎలక సో మయ్యగౌడ్,తుమ్మల సైదయ్య,అంబటి భిక్షం ,తుమ్మకొమ్మ యోనా,సుశీల,రేపాకుల మురళి,తురక వీరయ్య,చిన్న ం వీరమల్లు,పిన్నపరెడ్డి వెంకటరెడ్డి,జుట్టుకొండ కళ మ్మ, యానాల సోమయ్య,బజ్జుల సైదులు,అర్జున్,శీలం వెంకన్న,దిద్దుల వెంకటేశ్వర్లు, నకినబోయిన శంభయ్య,మీసాల వీరబాబు, జానీ,చింతకాయల పర్వతాలు, పాశం వీరబాబు,పంగ వెంకటి, చింతకాయల మల్లయ్య,ముసిని శంభయ్య,కిశోర్,భిక్షం,ఖాసిం,ఎస్కె.సైదా తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు



**నేరేడుచర్ల మే 29 ప్రభాతవార్త:**

నేరేడుచర్ల మండలంలోని సోమారం, బూరుగుల తండా, బోడలదిన్న గ్రామపంచాయతీలలో నర్సరీలను గురువారం జిల్లా పరిషత్ సిఈఓ వి.వి అప్పారావు అకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది సెర్ప్ సిబ్బంది మండలపరిషత్ సిబ్బందితో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమ సుందర్రెడ్డి మండల పరిషత్ సిబ్బంది ఏపీవో నాగేందర్, ఏపీఎం శేఖర్ ,టెక్నికల్ అసిస్టెంట్లు ,పంచాయతీ కార్యదర్శులు సోమారం, బూర్గులతండా, బోడలదిన్న కార్యదర్శులు రమేష్,స్వరూప, పద్మ, ఫీల్డ్అసిస్టెంట్లు సుజాత, రజిత, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండలకార్యదర్శిగా కందుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవఎన్నిక



**హుజూర్నగర్ టౌన్,మే29,ప్రభాతవార్త:**

హుజూర్నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ మండల కమిటీ సమావేశం పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఆయన సమక్షంలో ఎన్నుకున్నారు. పార్టీ మండల కార్యదర్శిగా కందుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా ధనరాజ్ రెడ్డి లతోపాటు కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ కనకయ్య, శ్యామ్సన్, మనోజ్, ఆనంద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నూతన కమిటీ కార్యవర్గం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గసభ్యులు మండవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతి భీమలింగేశ్వర స్వామి పాలకమండలి నియామకం కోసం దరఖాస్తు చేసుకోవాలి

**హుజూర్నగర్ టౌన్, మే29,ప్రభాతవార్త:**



హుజూర్నగర్ పట్టణం లోని పార్వతీ భీమలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల పాలక మండలి నియామకం కొరకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని దేవస్థాన కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి గురు వారం ఒక ప్రకటన లో కోరారు. దేవస్థాన నూతన పాలకమండలి నియామకం కొరుతూ ఈ నెల 27న దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ వారి ద్వారా ఉత్తర్వులు వెలువడినట్టు ఆయన తెలిపారు. ఈ పాలకమండలి నియామకం కొరకు అర్హులైన వారు 20 రోజుల్లోగా సహాయక కమిషనర్, నల్లగొండ వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## వేతనాలు మంజూరు చేయాలని ధర్నా

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఉపాధి కూలీల వేతనాలు రాక పస్తులు ఎన్ని రోజులు ఉండాలి అంటూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోగ్రామీణ ఉపాధి హామీ కూలీల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులను ఇవ్వాలని , ఉపాధి పనిని పట్టణ కూలీలకు పెట్టాలని, పని దినాలను 200 రోజులకు, రోజు కూలి 600 రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు మాట్లాడుతూ బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా నిధులను , పని దినాలను , కూలీల జాబ్ కార్డులను పెద్ద ఎత్తున కోత విధించిందని విమర్శించారుఅనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి సమర్పించారు. ఈ




కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం, జిల్లా నాయకులు సోమపంగా జానయ్య, నల్ల మేకల అంజయ్య, షేక్ సైదా హుస్సేన్, మిట్టపల్లి లక్షి ్మ, ఆరే రామకృష్ణారెడ్డి, గుంజ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు మేకనబోయిన శేఖర్, వల్లపు దాసు సాయికుమార్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, నాయకులు కిన్నెర వెంకన్న, బుడిగే ధనుంజయ్ గౌడ్, సిరికొండ చిన్న శ్రీనివాస్, రాచకొండ సైదులు, మేరెడ్డి కృష్ణారెడ్డి, మామిడి సుందరయ్య, శిగా శ్రీనివాస్, బోడపట్ల హుస్సేన్, వీరబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13 వరకు ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు )సూర్యాపేట నందు 220 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కోదాడ నందు 220 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జూన్ 3 వ తేదీన మొదటి లాంగ్వేజ్ తెలుగు ,జూన్ 4 న రెండవ లాంగ్వేజ్ హిందీ ,జూన్ 5 న థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్, జూన్ 6 న గణితం, జూన్ 9 న ఫిజికల్ సైన్స్, జూన్ 10 న బయోలాజికల్ సైన్స్,జూన్ 11 న సోషల్ స్టడీస్, జూన్ 12 న ఓ ఎస్ ఎస్ సి మెయిన్ లాంగ్వేజ్ 1 సంస్కృతం !! అరబిక్ , జూన్ 13 న ఓ ఎస్ ఎస్ సి మెయిన్ లాంగ్వేజ్ 2 సంస్కృతం !! అరబిక్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తాసిల్దార్లు పరీక్షలు జరిగే ప్రాంతాలలో బి యన్ యస్ యస్ సెక్షన్ 163 విధించాలని, పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్ లను మూసి వేపించాలని సూచించారు.పదో తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పులు దొరలకుండా నిర్వహించాలని,మాల్ ప్రాక్టీస్ లాంటి సంఘటనలకి అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షలకి హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షి ంచారు.

## ప్రజల రక్షణకై పోలీసు తనిఖీలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రజల రక్షణ, భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేస్తున్నాము అని జిల్లా ఎస్పి నరసింహ ప్రకటనలో తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో వాహనదారులు రహదారి భద్రత జాగ్రత్తలు పాటించాలని ముందస్తు జాగ్రత్తల వల్ల రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షి తంగా గమ్యాన్ని చేరుతారని అన్నారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించి వాహనాల నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తూ జరిమానా విధిస్తున్నాము, ఈ జరిమానా అనేది మార్పు కోసమే అని ఎస్పీ తెలిపారు. ఒకరి తప్పు, నిరక్ష ్యం వల్ల మరొకరు రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నందున ప్రతిఒక్కరూ రోడ్లపై అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. గత ఐదు నెలల కాలంలో నిభందనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న 1,25,000 వాహనాలపై జరిమానా విధించినట్లు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 6500 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ సందర్బంగా ఎస్పి పలు సూచనలు చేశారు. వాహనాలు వేగంగా నడపవద్దని మద్యం మత్తులో వాహనాలు డ్రైవ్ చేయవద్దని అన్నారు. రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహ నాలు నిల్పవద్దని సూచించారు. తప్పుడు మార్గాల్లో వాహనాలు డ్రైవ్ చేయవద్దని వాహన పరిమితికి మించి రవాణా చేయవద్దన్నారు. ఇన్సూరెన్స్, లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. మూల మలుపుల వద్ద ఇండికేటర్ ఉపయోగించాలని వాహనాలను మంచి కండిషన్లో ఉంచుకోవాలన్నారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ స్ ను ఉపయోగించవద్దని ఎక్కువసేపు వాహనాలను నడపవద్దని ఎక్కువ దూరం ప్రయాణిస్తే మార్గమధ్యంలో విశ్రాంతి తీసుకోవాలని నిద్రావస్థలో డ్రైవింగ్ చేయవద్దని ఎస్పీ నరసింహ సూచించారు.



## బీజేపీ వన్ టౌన్ ఉపాధ్యక్షుడిగా మోదాల అశోక్ యాదవ్

*మిర్యాలగూడ. మే 29 ప్రభాతవార్త*

బీజేపీ పార్టీ మిర్యాలగూడ వన్ టౌన్ ఉపాధ్యక్షుడిగా మోదాల అశోక్ యాదవ్ ని నియమిస్తూ జిల్లా అధ్య క్షుడు నాగం వర్షిత్ రెడ్డి గురువారం ఉ త్తర్వులిచ్చరు. ఈ సందర్భంగా తన నియా మకానికి సహకరించిన మిరా ్యలగూడ వన్ టౌన్ అధ్యక్షుడు బంటు గిరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధి నేని శ్రీనివ ాసరావు, సీనియర్ నాయ ుకులు బంటు సైదులు, జిల్లా ఉపా ధ్యక్షులు రేపాల పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కనపర్తి సత్య ప్రసాద్, ఎడ్ల రమేష్, హనుమంత రెడ్డి కొండేటి సరిత నాగిరెడ్డి చిల్లంచర్ల అభి వెంకటరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతనికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అశోక్ అన్నారు.



## ప్రజలందరూ సంతోషంగా ఉండాలి:.

*సూర్యాపేట టౌన్, మే 29, ప్రభాతవార్త:*



ప్రజలందరూ సుఖ సంతోషాలతో,పాడిపంటలతో సంతోషంగా ఉండాలని మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రం ఆరో వార్డు దాసాయిగూడెం లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బొడ్రాయి మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సకాలానికి వర్షాలు కురిసి రైతులు పండించే పంటలకు సహకరించాలని గ్రామ దేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ వద్ద పూజలు నిర్వహించి ప్రజలను చల్లగా ఉండేలా చూడాలని కోరారు. డీజే సౌండ్ తో గ్రామ మహిళలు బోనాలతో ర్యాలీ నిర్వహిస్తూ నృత్యాలు చేయగా వారిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చినుముల శ్రీనివాస్ రెడ్డి, సైదిరెడ్డి, లక్ష ్మయ్య,సైదులు,శ్రీశైలం, మీనయ్య,తిరుమలేష్, మల్లేష్, , కరుణాకర్ రెడ్డి,నాగుల వాసు, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## రిటైర్డ్ ఉద్యోగస్తులకు దాత కు సన్మానం

*తిరుమలగిరి మే 29 ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవన్ కు విరాళం రూ.1,00,116లు.ఇచ్చిన దాత తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య ను శాలువా, మెమెంటో తో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి బన్వరి నర్సయ్య, కోశాధికారి పందిరి సత్యనారాయణ, సంకేపల్లి జయపాల్ రెడ్డి, సంకేపల్లి సత్తిరెడ్డి, చెట్టిపల్లి మల్లయ్య , గార్లపాటి రాం రెడ్డి, కునుసోతు రాములు, సంద శ్రీరాములు, గిర్నేపల్లి సారంగపాణి, కుకునూరు ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సీతారామచంద్ర స్వామి వారి మాస కల్యాణం

*సూర్యాపేట టౌన్, మే 29, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో నేడు శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణం నిర్వహిస్తున్నట్లు మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పుట్టిన నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకముతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదము నిర్వహించబడుననీ తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నీ దర్శించుకుని తరించాలన్నారు.

## నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

*నాగారం మే 29 ప్రభాతవార్త*



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి మరియు నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ అశోక్ అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో పెస్టిసైడ్స్ షాపుల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని రైతులకు అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. విత్తనాలను నాణ్యమైన ధరలకు విక్రయించాలని అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ కేంద్రాన్ని సందర్శించి స్కూలు ప్రారంభం కాకముందే యూనిఫామ్స్ అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య ఎంఈఓ ప్రభాకర్ ఏవో కృష్ణకాంత్ తదితరులు ఉన్నారు.

# తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందాలి

*చౌటుప్పల్, మే 29 ప్రభాతవార్తైతులు*

వ్యవసాయం చేయడంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులను సాధించే పద్ధతులను అవలంబించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం సుజాత, డాక్టర్ కే వాణిశ్రీ లు తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద గురువారం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డా. సుజాత, డా!!!వాణిశ్రీ లు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతులు, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం, ఎరువులు, పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్ర పరుచుకోవటం, సాగునీటిని ఆదా చేసే మార్గాలను, పంట మార్పిడి, చెట్లను పెంచుట, వరి, పత్తి, కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి, భూసారా పరీక్షల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. రైతులు పొలంలోని వరి కొయ్యలను తగులబెట్టకుండా భూమిలో కలియ దున్నాలని తెలిపారు. ప్రతి రైతు భూసార పరీక్ష చేసుకోవాలని, భూసారా పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలన్నారు. వరి లో సుడిదోమ



నివారణకు కాలి బాటలు తీయడం, కాండం తొలిచే పురుగు నియంత్రణకు లింగాకర్షక బుట్టలు పెట్టడం, నాటిన 15 రోజుల లోపు గుళికలు వేసుకోవటం, పత్తి లో రసం పీల్చే పురుగు ల నివారణకు కాండం పూత పద్ధతి వంటి సస్యరక్షణ చర్యలు చెపట్టాలని శాస్త్రవేత్తలు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ రైతు నమోదు కొరకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి త్వరగా పూర్తి చేయాలన్నారు. పచ్చి రొట్ట ఎరువైన జీలుగ విత్తనాలు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని వాటిని వేసుకొని భూసారాన్ని పెంచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఎం శంకరయ్య, ఉద్యాన శాఖ ఎఫ్ వో హరీష్, పిఏసిఎస్ సభ్యుడు చిన్నగోని అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

# రోడ్లన్నీ ద్వంసం సెంట్రల్ డ్రైనేజీ పేరుతో రోడ్ల విధ్వంసం

*సూర్యాపేట టౌన్, మే 29, ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. చక్కదనాల సీసీ రోడ్లన్నీ రోడ్డు మధ్యలో జెసిబి ల దాటికి విలవిలలాడిపోతున్నాయి. అమృత సిటీ పేరుతో జరుగుతున్న సెంట్రల్ డ్రైనేజీ సిస్టం పనులన్నీ అస్త వ్యస్తంగా ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంచి రోడ్లన్నీ తవిపడేసి మళ్లీ వాటిని పూర్వ వైభవం తెచ్చేలాగా ఎప్పటికీ చేస్తారోనని ప్రజలందరూ ఎదురుచూస్తు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్, శ్రీ రామ్ నగర్ ప్రాంతాల్లో ఏ గల్లి నుండి ప్రయాణిద్దామన్నా ప్రజల కష్టాలు వర్ణనాతీతం. మొదటగా రోడ్డు మధ్య ప్రాంతాన్ని నిర్ణయించి హోల్స్ పెట్టేది ఒకరు, పెట్టిన హోల్స్ ప్రకారం రోడ్డును రెండుగా చీల్చేది మరొకరు,





తదుపరి పైపులు వేసే వారి తర్వాత అక్కడక్కడ నిర్మించాల్సిన మ్యాన్ హోల్స్ కు మార్కింగ్ ఇస్తూ కట్టేవారు మరొకరు. ముగ్గురు మధ్యన మూడు ముక్కలాట లాగ రోడ్డు పనులు నత్తనడకన నడుస్తున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. అసలే వర్షాకాలం సమీపిస్తుంది గుంతల మయమైన దిగబడే రోడ్లతో ప్రయాణాలు ఇంకెన్ని కష్టాలు పడాలని ఉందో అనుకుంటేనే భయమేస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ విస్తు పోతున్నారు. వాస్తవానికి ఒక అభివృద్ధి జరుగుతుంది అంటే అక్కడ కొంత కాలయాపన కొంత నష్టం కష్టం కలిగే అవకాశం ఉంటుంది. జిల్లా కేంద్రంలో కూడా వర్షాలు పడుతూనే ఉన్నాయి. నేపద్యంలో వర్షాలు పడేటప్పుడు పనులు సజావుగా సాగే పరిస్థితి లేదు. వర్షాలు లేని సమయంలోనే తొందరగా డ్రైనేజీ పనులన్నీ పూర్తి చేస్తే నాణ్యతతో పాటు హడావిడి లేకుండా పనులన్నీ సకాలంలో జరిగే అవకాశం ఉంది. అలా కాకుండా తీరా వర్షాకాలం సమీపించే సమయం ఆసన్నమయ్యేటప్పటికి ఎక్కడి రోడ్లన్నీ అక్కడ తవ్వి ఉండటంతో వర్షపు నీళ్లతో గుంతలు నిండటం, వాహనాలు దిగబడిపోవడం ప్రతిరోజు జరుగుతున్న నిత్య కృత్యం. ఏ సందు గుండా ఎటువైపు వెళ్తున్న ఎక్కడ రోడ్డు బ్లాక్ అవుతుందో తెలియని అయోమయ స్థితి నెలకొని ఉంది. అంతేకాకుండా ఒక క్రమ పద్ధతిలో ఒక రోడ్డు తర్వాత ఒక రోడ్డు పనులు జరపకుండా తమకు అనుకూలంగా ఎక్కడ ఉంటే అక్కడ పనులు చేస్తూ మిగతా పనులను మధ్య మధ్యలో వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు ఆయా వీధులలో ఇప్పటికే నల్ల కనెక్షన్లు కొన్నిచోట్ల ధ్వంసం కావడం, వాటిని రిపేర్ చేయడానికి మరికొంత కాలం పట్టడం జరుగుతుంది. పనులు జరగడానికి తాము వ్యతిరేకం కాదని, అయితే తమ వీధిలో గతంలో రోడ్లు ఏ విధంగా ఉండేవో మళ్లీ ఆ విధంగా చేస్తే మంచి ఉంటుందని అన్ని వార్డుల ప్రజలందరూ కూడా పార్టీ రహితంగా విన్నవిస్తున్నారు. మరి తవ్వి పడేసిన రోడ్లన్నీ పనులు సకాలంలో పూర్తయి పూర్వం లాగే ఉండాలని, ఇందుకు సంబంధించి సదరు కాంట్రాక్టర్ యధావిధిగా రోడ్లన్నీ చక్కగా ఉండేలా పనులు సకాలంలో చేయాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుతున్నారు. ఆ దిశగా కాంట్రాక్టర్ స్వయంగా పనులను పర్యవేక్షి ంచి నాణ్యతతో సకాలంలో పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని మనము ఆశిద్దాం.

# విద్యార్థులకు ఉచిత శిక్షఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

*ధర్మారం ప్రభాతవార్త*

ధర్మారం మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న, చదువు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష ్యంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మల్లాపూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ . కే. దేవసేన తెలిపారు. ఇటీవల కాలంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉంటుందన్నారు 18 నుండి 25 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థులు శిక్షణకు అర్హులు అన్నారు. జూన్ మాసం లో రాష్ట్ర వ్యాప్తంగా 239 సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులతో పాటు చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు సైతం నియమ నిబంధనల ప్రకారం శిక్షణకు అర్హులన్నారు శిక్షణ అనంతరం ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు పేర్కొన్నారు . పదవ తరగతి , ఇంటర్మీడియట్ , ఐటీఐ, పాలిటెక్నిక్ , డిగ్రీ పూర్తి చేసిన , డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులతో పాటు , చదువు మధ్యలో మానేసి 18 నుండి 25 సంవత్సరాలు వయసు కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులు మల్లాపూర్ గురుకుల పాఠశాల కాలేజీలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు పాఠశాల కార్యాలయంలో సంప్రదించా లని ప్రిన్సిపల్ దేవసేన తెలిపారు.




# నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలి దైద రవీందర్

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 29*



నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు తోడుపడాలని నకిరేకల్ సీనియర్ నాయకుడు దైద రవీందర్,నార్కట్పల్లి మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,రోడ్డు భవనాల, మరియు సినిమాట్రోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లను కోరారు. గురువారం ఖమ్మం జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి వెళ్తూ మార్గమధ్యంలో నార్కట్పల్లి వివేరా హోటల్ వద్ద సందర్భంగా స్థానిక నాయకు లు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం స్వాగతం పలికి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకై తోడ్పడాలని కోరారు.

# నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్ పాష.

## బాధితురాలికి ఆరు తులాల బంగారం ముట్ట చెప్పిన ఆర్టీసీ యాజమాన్యం.ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా పషాకు అంజయ్యకు సన్మానం

*ప్రభాతవార్త నకిరేకల్ మే 29*



నకిరేకల్ పట్టణంలోని రహమత్ నగర్ కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ పాషా తేది 25/05/2025 న గిళీ29గితీ 3851 నెంబర్ గల ఆర్టీసి బస్సు సూర్యాపేట నుండి హైదరాబాదు సర్వీసు లో సూర్యపేట కు చెందిన రామిశెట్టి శాంతకుమారి పెళ్లికి వెళ్లి వస్తువు బస్సులో 6 తులాల బంగారం మరిచిపోయింది ,దానిని గమనిచిన డ్రైవర్ పాషా కండక్టర్ అంజయ్య బ్యాగ్ తెరిచి చూడగా అందులో 6తులాల బంగారం మొబైల్ కొంచం డబ్బులు ఉన్నవి వెంటనే గౌరవ డిపో మేనేజర్ కి అందజేశారు ,సంబంధిత ప్రయాణికురాలుకి డిపోలో అందజేశారు ఇంతటి నిజాయితీ చాటుకున్న నకిరేకల్ కు చెందిన డ్రైవర్ పాషా కండక్టర్ అంజయ్య ను డిపో మేనేజర్ సిఐ తోటి ఉద్యోగులు అభినందించారు, విషయం తెలుసుకున్న ఆర్టీసీ ఎం డి. గౌరవ సజ్జనార్ సార్ హైదరాబాద్ బస్ భవన్ కు పిలిచి పాషా అంజయ్య లను సన్మానించి అభినందించారు. తోటి ఆర్టీసీ సిబ్బంది వారు పాషాను, అంజయ్యకు ప్రత్యేక ధన్యవా దములు, తెలియజేశారు, బాధితురాలు ఆర్టీసీకి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# అక్రమ పశువుల రవానాను అరికట్టేందుకే ప్రత్యేక చెక్ పోస్టులు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*మాడుగులపల్లి , మే 29 ప్రభాతవార్త:*





రానున్న బక్రీద్ సందర్భంగా, పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్ట్ ల ఏర్పాటు ద్వారా,పశువుల అక్రమ రవాణా, నివారణకు అప్రమత్తంగా ఉండాలనీ సిబ్బందినీ ఆదేశించిన జిల్లా ఎస్పీ.విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ప్రతి వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచన..జిల్లాలో చెక్ పోస్టుల వద్ద 24 గంటలు, పోలీసు సిబ్బంది పర్యవేక్షి స్తూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు..చేయాలనీ ఎవరైనా చట్టవిరుద్ధంగా పశువులను అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పశువుల క్రయ విక్రయాలు జరిపే రైతులు, వ్యాపారులు సంబంధిత గ్రామ పంచాయతీ, మునిసిపల్ అధికారులచే ధృవీకరించబడిన రశీదులను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

# భవిత కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలి

## అధికారులను ఆదేశించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ( కనగల్) .ప్రభాతవార్త. మే 29*



గురువారం ఆమె నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో చేపట్టిన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భవిత కేంద్రాలలో కల్పించాల్సి న మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా ర్యాంపు, టాయిలెట్స్, ఆక్టివిటీ రూము, ఇతర అన్ని సౌకర్యాలు భవిత కేంద్రంలో ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎంఈఓ తో పాటు, ఇంజనీరింగ్ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి వహించి పూర్తిచేయాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ,ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ వెంకన్న, ఆర్ఐ విజయ, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

# బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

## రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి

*భువనగిరి ,మే 29 ప్రభాతవార్త:*

బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడం కోసం జూన్ 6వ తేదీ నుంచి జరిపే ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సంబంధిత అధికారులను కోరారు. బడిబాట కార్యక్రమం లో బాగంగా సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చేపట్టిన విభిన్న కార్యక్రమాల వల్ల ఈ సంవత్స రం 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు.ఫలితాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డిజిటల్ విద్యా బోధన,సుశిక్షి తులైన ఉపాధ్యాయులు , మధ్యాహ్న సన్న బియ్యం భోజన పథకం కల్పిస్తున్న వసతులను సమాజానికి వివరించే ప్రయత్నం చేయాలని అన్నారు.జూన్6 న జరిగే గ్రామ సభను ప్రతి ఆవాస ప్రాంతంలోని వారందరికీ సమాచారం అందించి భాగస్వాములను చేయాలని కోరారు.బడి బాటలో భాగంగా నిర్వహించే రోజు వారీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు.:ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన,బడి బయటి పిల్లల గుర్తింపు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు,నమోదు పత్రాల పంపిణీ,జూన్11నపాఠశాలకు సంబంధించిన అన్ని



వర్గాలతో సమావేశం నిర్వహించి చర్చిండం.జూన్12:నస్వాగత దినోత్స వం,అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్స వం, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం,జూన్13నసామూహిక అక్షరాభ్యాసం, బాల సభ నిర్వహణ, జూన్16నఎఫ్.ఎల్.ఎన్.రోజు, అభ్యసనాభివృద్ధి కార్యక్రమం ,జూన్17న ప్రత్యేక అవసరాల పిల్లల దినోత్స వం, బాలికా విద్యా దినోత్స వం,జూన్18నవన మహోత్స వం,డిజిటల్ విద్యా బోధన దినోత్స వం ,జూన్19న:ఆట పాటల దినోత్స వం నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింట్ అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ. ఓ.శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వైద్యశాఖ అధికారి ఎం.మనోహర్, సంక్షేమ అధికారులు నరసింహారావు, యాదయ్య,వసంత కుమారి,సీ.ఎం . ఓ. పెసరు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల పై అవగాహణ

*సూర్యాపేట టౌన్, మే 29, ప్రభాతవార్త*



:జిల్లా ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు గురువారం ఉపాధ్యాయుల వేసవి శిక్షణ తరగతుల్లో షీ టీమ్స్, పోలీస్ కళాబృందం వారు డ్రగ్స్ నిర్మూల, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు, వీటి నివారణలో ఉపాధ్యాయుల పాత్ర అనే అంశాలపై సూర్యాపేట పట్టణ పరిధిలోని హనుమాన్ నగర్ లో ఉన్నటువంటి నెంబర్ వన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయలకు కెపాసిటి బిల్డింగ్ ప్రోగ్రాం నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎంకార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. విద్యాలయాల్లో విద్యార్థుల నడవడికపై దృష్టి పెట్టిన చెడు అలవాటుకు గురైతే సన్మార్గంలో నడపాలి అన్నారు. షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యతిపతి రావు, జిల్లా రిసోర్స్ పర్సన్స్ వేల్పుల వెంకటేశ్వర్లు, అంకతి వెంకన్న, మధుసూదన్ రెడ్డి, ఖాదర్ పాషా, దండాల మధు, షీ టీం మహిళా కానిస్టేబుల్ ఉమా, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున , గురులింగం,మరియు టీచర్స్ పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలలో చేపట్టిన సివిల్ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త. మే 29*

గురువారం ఆమె ఉదయాదిత్య భవన్లో భవిత కేంద్రాల పై మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓ లు, ఐఆర్పీలు, తదితరులతో సమీక్ష నిర్వహించారు . జిల్లా వ్యాప్తంగా భవిత కేంద్రాల్లో చేపట్టిన పనుల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు, ఐఆర్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు చేయిస్తుండడం పట్ల ఆమె అభినందించారు. జిల్లాలో 22 భవిత కేంద్రాలకు సివిల్ పనులు ప్రారంభించేందుకు అడ్వాన్సు సైతం మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భవిత కేంద్రాలలో మెరుగైన వెసులుబాటు కల్పిస్తే పిల్లల సంఖ్య పెరుగుతుందని, ఎక్కువ మంది ఈ కేంద్రాలలో చేరుతారని, తద్వారా పటిష్టమవుతాయని, అందువల్ల ఎం ఎస్ ఓ లు , ఐఆర్పి లు వ్యక్తిగత శ్రద్ధ వహించి పనులు పూర్తి చేయాలన్నారు. ముందుగా అన్ని భవిత కేంద్రాలలో టాయిలెట్లు, రైలింగ్, ర్యాంపు, యాక్టివిటీ రూంలు ముఖ్యమని ,వాటిని వారం రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. పిల్లలు భవిత కేంద్రాలను తమ సొంతంగా భావించే విధంగా కేంద్రాలలో పరికరాలతో పాటు, రంగులతో తీర్చిదిద్దాలన్నారు. ఇందుకుగాను ఆయా కేంద్రాలకు ఎలాంటి పరికరాలు కావాలో ముందే జాబితా పంపించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిత కేంద్రాలలో వినియోగించనున్న సామాగ్రి ,ఆట వస్తువులు ,కుర్చీలు, ఆట బొమ్మలు, టీచింగ్, లర్నింగ్ మెటీరియల్ తదితరాలను ప్రదర్శించారు. అదనపు కలెక్టర్లు జే .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ, దేవరకొండ ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓ లు ,ఐఆర్పీలు ,బిక్షపతి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

